


బస్తాకు కేజిన్నర
చొప్పున కట్‌చేసి
కొంటున్న వైనం

చేసేదేమి లేక
సరుకును
విక్రయిస్తున్న రైతులు

సౌకర్యాలు
లేకపోవడంతోనే
ఇలా జరిగిందని రైతుల
ఆవేదన



వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 9, మే, 2023 16 పేజీలు




# రేట్లు పెంచేశారు

వరి
కోత యంత్రాలకు
పెరిగిన డిమాండ్

అకాల వర్షాలను అవకాశంగా
చేసుకుంటున్న యజమానులు

గంటకు రూ. 2500పైనే

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ: అకాల వర్షాలను అవకాశంగా చేసుకుని వరి కోత యంత్రాల రేట్లను భారీగా పెంచేశారు. పంట కోత కోయని రైతులందరికీ ప్రస్తుతం ఒకేసారి మిషన్లు అవసరం అవుతున్నాయి. దీంతో వాహన యజమానులు ఎంత అడిగితే అంత ఇవ్వాల్సి వస్తుంది. వర్షాలకు నేల పచ్చిగా మారడంతో చైన్ మిషన్లకు డిమాండ్ ఎక్కువగా ఉంది. ప్రాంతాన్ని బట్టి గంటకు రూ. 2500 నుండి 3500 వరకు రైతుల నుండి వసూలు చేస్తున్నారు. ఈ ఏడాది యాసంగి 4 లక్షల ఎకరాలకు పైగా వరిని సాగు చేశారు. ఫిబ్రవరిలోనే కొన్ని చోట్ల కోతలు ప్రారంభమయ్యాయి. ఇతర ప్రాంతాల నుండి కోత యంత్రాలు జిల్లాకు భారీ ఎత్తున వచ్చాయి. వర్షాలు కురవక ముందే గంటకు రూ. 1400 నుండి రూ. 1600 వరకు కిరాయి తీసుకున్నారు.



2 లో..

## ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న మంత్రి



16లో..















## రేట్లు పెంచేశారు

(మొదటి పేజీ తరువాయి..)

చైన్ మిషన్‌కు రూ. 1700 నుండి రూ. 2 వేల వరకు వసూలు చేసేవారు. అయితే చాలా వరకు మిషన్లు వెనక్కి వెళ్లిపోయిం. కొన్ని యంత్రాలు మాత్రమే అందుబాటులో ఉండడంతో వీటి కోసం రూతులు పోటీ పడుతున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఇంకా 20 శాతం దాకా పంట చేన్లలోనే ఉంది. ఇప్పటికే అకాల వర్షాలకు వడ్లు నేలరాలాయి. తద్వారా నష్టాల్లో కూరుకుపోయి రైతులు లబోదిబోమంటున్నారు. వానలు కొనసాగుతుండడంతో మిగిలిన కాస్తంత పంటనైనా దక్కించుకోవడానికి కోతకు సిద్ధమవుతున్నారు. కానీ కోత యంత్రాల యజమానులు రేట్లు పెంచడంతో రైతులు మరింత కుదేలవుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో అడిగినంత ఇచ్చి పంటను కోయిస్తున్నారు.

**గంటకు రూ. 2 వేల పైనే ఇచ్చా: శ్రీను**

మిషన్లు అందుబాటులో లేకపోవడంతో యజమానులు రేట్లు పెంచారు. గంటలకు రూ. 2 వేలు చెల్లించి రెండు రోజుల క్రితం పంట కోయించాను. ఇంకా మూడెకరాలు కోయించాల్సి ఉంది. అకాల వర్షాలతో నష్టపోతున్న రైతుల నుండి ఎక్కువ డబ్బులు తీసుకోవడం సరికాదు.

## మార్కెట్ యాజమాన్యం, వ్యాపారస్థుల కుమ్మక్కు

**మహబూబాబాద్, మే8, ప్రభాతవార్త**

మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షానికి మార్కెట్‌లో విక్రయానికి తీసుకొచ్చిన ధాన్యం, మొక్కజొన్న, మిర్చి మొత్తం తడిసి ముద్దైంది. దీంతో రైతులు లోబోదిబో మంటున్నారు. ఉదయం 5గంటల నుండి 10గంటల వరకు టోకెన్ ఇచ్చి ధర నిర్ణయిస్తారు.అనంతరం కాంటాలకు రాకుండా కాలయాపన చేయడంతోనే ఇంతా అనర్థానికి దారితీసిందని రైతులు వాపోతున్నారు. జిల్లాకేంద్రంలో ఉన్న మార్కెట్‌లో సరైన సౌకర్యాలు లేకుండా ధాన్యం నిల్వ ఉంచుకోవడానికి రెకుల షెడ్‌లు లేకపోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. షెడ్‌ల పక్కన పోసిన ధాన్యం, మిర్చి బస్తాలు వర్షం కారణంగా పూర్తిగా నీటిలో మునిగిపోయాయి. మార్కెట్‌లో సైడ్‌డ్రైనేజి సరిగా లేకపోవడంతో వర్షపు నీరు నిల్వ ఉండటంతో ఇలాంటి దుస్థితి ఏర్పడింది. ప్రతియేటా మార్కెట్‌కు లక్షలాది రూపాయలు ఆదాయం వస్తుందని అది ఎటు దారి మళ్లుతుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక రైతు వ్యాపారస్తున్ని పాట అయి దాదాపు 3గంటలు కావోస్తుందని కాంటాకు ఎప్పుడు వస్తారని ప్రశ్నించగా సదరు వ్యాపారస్థుడు ఇష్టం ఉంటే ఉండు లేకపోతే వెళ్లిపో అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో రైతు ఎటుతోచక మార్కెట్‌లోనే ఉండడంతో మధ్యాహ్నం వచ్చిన అకాల వర్షానికి ధాన్యం, మిర్చి తడిసిపోయిందని సదరు రైతులు అంటున్నారు. మిర్చి సరుకు తడిసిపోయిందని బస్తాకు కేజి నుండి కేజిన్నర చొప్పున కటింగ్ చేసి సరుకును కొంటామని వ్యాపారస్థులు అనడంతో రైతులు దిక్కుతోచని అగమ్యగోచర స్థితిలో పడిపోయారు. ఉన్న మిర్చి బస్తాలను ఎక్కడకి తీసుకెళ్లాలో తోచక వ్యాపారులు చెప్పిన ప్రకారం బస్తాకు కిలోన్నర తీసివేసి విక్రయిస్తున్నామని, దీనికి మార్కెట్ యాజమాన్యం కూడా వత్తాసు పలికిందని రైతులు ఆరోపిస్తున్నారు. యాజమాన్యానికి, వ్యాపారస్థులకు లోపాయకార ఒప్పందంతోనే ఈ తతంగం అంతా జరుగుతుందని వాపోయారు. ఉన్నతాధికారులు సమీక్షించి బాధ్యులపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. వ్యాపారస్తులు, మార్కెట్ యాజమాన్యం ఇద్దరు కుమ్మక్కై రైతులను నట్టేట ముంచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతా జరుగుతున్నా మార్కెట్ చైర్మన్ మాత్రం జాడ లేదు. ఇప్పటికైనా మార్కెట్‌కు సరైన సౌకర్యాలు కల్పించి, మార్కెట్ యార్డును విస్తీర్ణం పెంచి వచ్చిన ధాన్యాన్ని సకాలంలో కంటా పెట్టించి రైతుల సరుకును త్వరితగతిన విక్రయించి కాంటా నిర్వహించాలని వారు కోరుతున్నారు.





## కంటి వెలుగును ప్రారంభించిన మేయర్ నీరజ

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు సోమవారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ బస్తి దావాఖానా నందు ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వం ఉచితంగా అందించే కళ్లద్దాలను అర్హులందరూ పొందాలని కోరారు. ఉచిత కళ్ళ ఆపరేషన్ కూడా చేయించబడతాయని తెలియజేవారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజ అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రాథమికంగా ప్రతి ఒక్కరికి కంటి వెలుగు ద్వారా కంటి పరీక్షలు



చేయాలని సదుద్దేశంతో భారత దేశంలో ఎక్కడా లేనివిధంగా నరికొత్త పథకాన్ని కేసీఆర్ రూపొందించి ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, ట్రేని కలెక్టర్ రాధిక గుప్తా, స్థానిక కార్పోరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు, ఆళ్ళ అంజిరెడ్డి, డివిజన్ నాయకులు, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ. రాంబాబు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య రాణి, ఏఎన్ఎంలు, కంటి వెలుగు వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన మహిళ హోంగార్డుకు సన్మానం

**ఖమ్మంక్రైం, ప్రభాతవార్త:**

ఉద్యోగ విరమణ పొందిన మహిళ హోంగార్డు మేరి గ్రేస్‌ను పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో బాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖకు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని, పోలీస్ కమీషనర్ కొనియాడారు. రిటైర్‌మెంట్ తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని, మీ విధి నిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్ ఆర్ఐఎస్ శ్రీశైలం, ఖమ్మం జిల్లా హోంగార్డ్ ఆఫీసర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షుడు బంక శీను, హోంగార్డ్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ.వెంకటేశ్వర్లు, రహీం, రవి, దివ్య తదితర హోంగార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## వచ్చిన ఫిర్యాదులన్ని త్వరితగతిన పరిష్కరించాలి

**-మున్సిపల్ కమీషనర్**



**ఖమ్మంకార్పొరేషన్, ప్రభాతవార్త:**

మున్సిపల్ కార్యాలయంలో సోమవారం కమిషనర్, శిక్షణ కలెక్టర్ రాధిక గుప్తా గ్రీవెన్స్ డే నిర్వహించడం జరిగింది. గ్రీవెన్స్ డేలో మొత్తం 38 కంప్లైట్స్ వచ్చాయి. వచ్చినటువంటి కంప్లైట్స్ అన్నిటిని త్వరగా పరిష్కరించవలసిందిగా కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. నీటి పన్ను, నల్ల కనెక్షన్ గురించి వచ్చిన కంప్లైంట్స్ అన్నిటిని తక్షణమే పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఎవరికైనా పంపులు రాని ఎడల అటువంటి కంప్లైంట్స్‌ని ఒకటి లేదా రెండు రోజుల్లో ఆ కంప్లైంట్ రెటిఫై అయ్యేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది.

## మేయర్‌ను సత్కరించిన మంత్రి పువ్వాడ



**ఖమ్మంకార్పొరేషన్, ప్రభాతవార్త:**

ఖమ్మం నగర మేయర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించి నేటికి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వారి క్యాంప్ కార్యాలయం నందు నగర మేయర్ పూనుకోల్లు నీరజని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా నగర మేయర్, మున్సిపల్ కమీషనర్‌ల ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు



**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త:**

ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం మేయర్ ఛాంబర్ నందు ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభిలు ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా కార్పొరేషన్ పాలకమండలి సభ్యులుతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. కమిషనఱ ఆదర్శ్ సురభి, మేయర్‌కి శాలువాతో సత్కరించి, మొక్కను అందించడం జరిగింది. అనంతరం సుడా చైర్మన్, ఏఎంసీ చైర్మన్, కార్పొరేటర్లు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కాంట్రాక్టర్లు మర్యాదపూర్వకంగా వారిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండు సంత్సరాల పూర్తి చేసుకొని మూడు సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్‌ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతూ రాష్ట్రంలోనే ఆదర్శ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దిన మన రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్‌కుమార్‌కి ప్రత్యేక ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలిపారు. సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, ఏఎంసీ చైర్మన్ దోరెపల్లి శ్వేత, సహాయ కమిషనర్ మల్లీశ్వరి, కార్పొరేటర్లు, ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# జోజిపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చెన్నారావుపేట, మే 8, ప్రభాతవార్త

మండలంలోని జోజిపేట నారాయణ తండా గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. తొలి సారిగా గ్రామంలో జైదుర్గా భవాణి, ఎఫ్‌పివో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి కేంద్రాన్ని మండల రైతుబంధు కన్వీనర్ బుర్రి తిరుపతి, గ్రామ సర్పంచ్ అంద్ర విజయరాణి బాలజోజితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఇలాంటి కేంద్రం ఏర్పాటు కవడం ఎంతో అదృష్టమన్నారు. ఇలాంటి అవకాశాన్ని రైతులు వినియోగించు కోవాలన్నారు. మధ్య దళారుల వద్దకు వెళ్లి ఇబ్బందులు పడే కంటే నేరుగా కొనుగోలు కేంద్రాలకు రావాలన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన ధర మేరకు ధాన్యం కొనుగోలు చేయడం జరుగు తుంద న్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, ఏవో సూర్యనారాయణ, జైదుర్గాభవాణి ఎఫ్‌పివో అధ్యక్షులు భూక్య



రవీందర్, ఏఇవోలు స్మిత, రఘు, భూక్య బాలునాయక్, బోడ ప్రవీణ్, బానోతు దేవ్‌సింగ్, బోడ లాల్య, నర్సు, వెంకన్న, ప్రవీణ్, జయంత్, హరిలాల్, బుచ్యనాయక్, చందు, రవి, పాల్గొన్నారు.

# విలేకరులను దూషించిన బూర సురేందర్‌ను కఠినంగా శిక్షించాలి

### -టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు నర్రా రఘువీర్



గోవిందరావుపేట ప్రభాతవార్త: అకారణంగా అసందర్భంగా విలేకరులను ఇష్టారీతిని దూషించిన బూర సురేందర్‌ను కఠినంగా శిక్షించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు నర్రా రఘువీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని చల్వాయి గ్రామంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ముఖ్య కార్యకర్తల సమావేశం ప్రధాన కార్యదర్శి సామ బుచ్చిరెడ్డి అధ్యక్ష జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నరా రఘువీర్ హాజరై, మాట్లాడుతూ.. గత శుక్రవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో పసర గ్రామం చౌరస్తాలో బొడ్రాయి విషయంలో ఎస్ఐ సిహెచ్. కరుణాకర్‌రావు ఇరువార్గలను పిలిచి మాట్లాడుతున్న క్రమంలో అక్కడకు వెళ్లిన పాత్రికేయులు పగడాల వాసురెడ్డి, కళ్లెం రవిలను సందర్భంగా లేకుండా బూతులు తిట్టడాన్ని తాము తీవ్రం ఖండిస్తున్నామని అన్నారు. స్థానిక సర్పంచ్, ఎస్ఐల ముందే ఈ విధంగా ప్రవర్తించడం అమర్యాదకరమనీ అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ఉన్న అధికారుల ముందే ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని అన్నారు. విలేకరుల వల్ల ఏమైనా నష్టం జరిగిన పాత్రికేయులు దూషించిన చట్టరీత్యా కేసు నమోదు చేసుకోవచ్చు లేదా పరువు నష్టం దావా వేయవచ్చు కానీ పాత్రికేయులను ప్రజల ముందు దూషించడం సమంజసం కాదని అన్నారు. దూషించడమే కాకుండా అంతు చూస్తాను అని బెదిరించడం మంచి పద్ధతి కాదని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని, లేనియెడల టీడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజెఎఫ్ పాత్రికేయులు తుక్కని ఎల్లారెడ్డి, సీనియర్ పాత్రికేయులు కంచర్ల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తేనెటీగల దాడి కలకలం..!

### -ఐదుగురుని జెడ్పి వైస్ చైర్ పర్సన్ నాగజ్యోతి వాహనంలో ఆసుపత్రికి తరిలింపు

### -వృద్దురాలు అంత్యక్రియాల్లో చోటు చేసుకున్న దుర్గాటన



తాడ్వాయి, ప్రభాతవార్త : గిరిజనులపై ఉన్నట్టుండి అకస్మాత్తుగా తేనటీగాలు దాడి చేసిన సంఘటన కలకలం రేపింది. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం కొండాపూర్ గ్రామంలో సోమవారం మధ్యాహ్నం ఈ సంఘటన జరిగింది. కొండపూర్ గ్రామస్తురాలు ఆరెం సారక్క అనే వృద్ధురాలు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. సోమవారం ఉదయం కుటుంబ సభ్యులు, బంధువులు వృధ్ధురాలు మృతదేహానికి అంతక్రియలు నిర్వహించేదుకు గ్రామ సమీపం లోని అడవిలోకి తీసుకెళ్లారు. అంతక్రియల నిర్వహన క్రమంలో గ్రామంలోని యువకులు బాంబులు పేల్చారు. ఆకస్మాత్తుగా పొగ పేరుకుని చెట్లపై ఉన్న తేనేటీగాలకు తగిలింది. ఈ క్రమంలో చెట్టుపైనుంచి తేనేటీగాలు గుంపులు గుంపులుగా గిరిజనులపై పడి దాడి చేసాయి. గిరిజనులు దాడికి తట్టుకోలేక చల్లచదురుగా పరిగేత్తారు. ఐదుగురు తీవ్రంగా గాయపడాకి జెడ్పి వైస్ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి ఈ విషయం తెలుసుకుని తన వాహనంలో ఐదుగురిని తాడ్వాయి ఆసుపత్రికి తరలించేను, ఆస్వాస్థ గురైన శతగత్రులకు డాక్టర్ చీరంజివి మెరుగైన వైద్యం అందించారు. గ్రామంలో మరో 15 మంది ఉన్నారని, వారిపై కూడా తేనేటీగాలు దాడి చేసాయని ఆసుపత్రికి చేరిన తెలిపారు. అంబులెన్స్‌ను గ్రామంలోకి పంపించి 15 మందికి మెరుగైన వైద్యం చేశారు. దీంతో ఆరోగ్యం కుదుట పడి ఇళ్లకు చెరుకున్నారు. జడ్పిటిసి వెంట మాజీ మండల అధ్యక్షుడు ఎన్.రమేష్, బిరెల్లి సర్పంచ్ చంద్రం, మండల కార్యదర్శి పొగు నగేష్ తదితరులు ఉన్నారు. జడ్పి వైస్ చైర్ పర్సన్ సేవలు మరవలేనివని, పేదలపట్ల తను చూపిన అంకిత భావం అభినందనీయం అన్నారు.



# నేరాలు-దారుణాలు



## అవినీతికి మారుపేరే మల్లంపల్లి ఆదర్శ గ్రామపంచాయతీ

### -మాచర్ల ప్రభాకర్ ఎంపీటీసీ



ములుగు రూరల్ ప్రభాతవార్త: సోమవారం మల్లంపల్లి ఎంపీటీసీ 1 మాచర్ల ప్రభాకర్ మాట్లాడుతూ.. పేరుకే ఆదర్శ గ్రామపంచాయతీగా మల్లంపల్లి గ్రామం కానీ లోపల అంతా సర్పంచ్, కార్యదర్శి చేసే కార్యక్రమాలు అందుకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయంటూ ఉదాహరణకు గడిచిన ఏప్రిల్ నెలలో నిర్వహించిన గ్రామ తైబజార్ తీర్మానాన్ని మేమందరం వ్యతిరేకించగా దానిని మరిచి బండి బాబు అను వ్యక్తిని ప్రోత్సహించి అతని ద్వారా రూ.60వేలు వనమా వేణు అనే వ్యాపారవేత్త వద్ద డిపాజిట్ చేసి రోజువారి చిట్టివసూలు రూపేనా గ్రామంలోకి వచ్చు వ్యాపార నిమిత్త వాహనాల వద్ద గ్రామపంచాయితీ పేరుతో చిట్టి రూపంలో అక్రమంగా వసూలు చేస్తున్నాడని, అతని వద్ద నుండి బుక్కులను డబ్బులను గ్రామపంచాయతీ కార్యాలయంలోనికి తెప్పించుకొని విచారణ చేసి చర్యలు తీసుకోవాలని గ్రామ కార్యదర్శికి తేదీ 13.04.2023న రాతపూర్వకంగా విన్నవించగా 27.04.2023న బండిబాబు వసూలు చేస్తున్న దానికి గ్రామపంచాయతీకి ఎలాంటి సంబంధం లేదని, అతన్ని పిలిచి అడగగా ఎటువంటి వసూలు చేయలేదన్నాడని కార్యదర్శి నాకు రాతపూర్వకంగా సమాచారం ఇచ్చారని, ఎలాంటి వసూలు చేయకపోతే గ్రామపంచాయతీ ముద్రతో కూడిన రసీదు ఎక్కడిది? ఈ వసూలుకు సహకరించినంది ఎవరు? ముఖ్యంగా గ్రామసర్పంచో! లేక కార్యదర్శి లాంటి వారు ఉంటేనే ఇలాంటి సాహసం చేయడానికి సిద్ధమవుతారు. మరి కార్యదర్శి తెలియదన్నప్పుడు దాని వెనుకున్నది సర్పంచేనా! అనే సందేహాలు రాకమానట్లేదు. ఇదేమిటని గ్రామసర్పంచ్‌ని అడగగా నాపై ఘర్షణకు దిగిన సందర్భాలు సైతం లేకపోగా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గృహ యజమానులు, వెంచర్ల యజమానుల వద్ద నుండి అక్రమంగా వసూలు చేస్తున్నావేంటి అని ప్రశ్నించగా నేను సర్పంచ్ పదవి రావడం కొరకు కోటి 50 లక్షలు రూపాయలు ఖర్చు పెట్టాను. ఆ పైసలు ఎలా రావాలి? అందుకే ఇలా భాజాప్త రాబట్టుకుంటున్నాను. నీవు ఎవరికి చెబుతావో చెప్పుకో నా ఇష్టం నీకు చేతనైంది చేసుకో అంటూ బహిరంగంగా పార్టీ నాయకులు, ప్రజలు, కార్యకర్తల మధ్య నాకు సవాలు విసరడం ఒక బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్ అయి ఉండి అదే పార్టీకి చెందిన ఎంపీటీసీననీ అయిన నాపై పార్టీ క్రమశిక్షణ చర్యలు మరిచిపోయి అడిషనల్ కలెక్టర్‌కు సర్పంచ్ ఫిర్యాదు చేయగా అది గమనించిన కార్యదర్శి గతంలో ఇక్కడ చేసి పోయిన కార్యదర్శి సహాయంతో ఇద్దరి మధ్య సయోధ్య కుదుర్చుకోగా అడిషనల్ కలెక్టర్ ఫిర్యాదు ఇచ్చిన సర్పంచ్ తిరిగినా ఫిర్యాదుపై చర్యలు ఏమైనాయని అడగక వదిలివేశాడు ఏంటని మేమే వ్యక్తిగత పనులపై కలెక్టర్ దగ్గరికి వెళ్ళగా వారు కూడా సర్పంచ్ చేసిన ఫిర్యాదుపై మాకు తెలిపారని ఇదంతా గమనించిన కార్యదర్శి, సర్పంచ్ ఇద్దరూ కుమ్మక్కై వచ్చిన దానిలో నీ కింత .. నా కింత వాటాలుగా పంచుకుని ప్రభుత్వానికి గ్రామపంచాయతీ నుండి వచ్చు ఆదాయాన్ని తమ జేబులోకి వేసుకుంటూ పైకి మాత్రం మేము చాలా నిజాయితీ పరులం, మేము నియమ నిబంధనతో పని చేస్తాం, మేము ప్రజా సంఘాల్లో నాయకులం అనే విధంగా కళ్ళిబొల్లి మాటలు చెబుతూ పైకి మాత్రం హుందాగా కనిపిస్తూ మేము చేసే పనులు ఎవరూ చూస్తాలేరు, మమ్మల్ని ప్రశ్నించే వారే లేరు, అంతా మాకే తెలుసు, మమ్మల్ని ఎవ్వరూ ఏమీ చేయలేరు. ఎవరితో మాకు ఏమీ కాదు .. ఏ అధికారితో గాని ఏ రాజకీయ నాయకుడితో కానీ మాకు ఎలాంటి భయం లేదూ వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుని అవకతవకలను వెలికి తీయాలని అలాగే దీనిపై బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధులు నా విన్నపం మన్నించి, స్పందించి మల్లంపల్లి గ్రామపంచాయతీలో జరుగు అక్రమాలపై విచారణ చేపట్టే విధంగా కార్యదర్శిపై ప్రభుత్వ చర్యలకు సహకరిం, సర్పంచ్‌పై పార్టీపరమైన క్రమశిక్షణారహిత చర్యలు తీసుకొని పార్టీ అభివృద్ధితో పాటు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తారని ఈ ప్రకటన ద్వారా బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులను మల్లంపల్లి ఎంపీటీసీ 1 మాచర్ల ప్రభాకర్ కోరుతూ మల్లంపల్లిలో అక్రమంగా వసూలు చేసిన చిట్టికి సంబంధింన ఆధారాన్ని సైతం వెలిబుచ్చారు. గ్రామప్రజలు మాత్రం మల్లంపల్లి గ్రామపంచాయతీలో జరుగు అవినీతిపై అధికార పార్టీ నాయకులు, సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో? వారిపై చర్యేలు తీసుకుంటారో? లేదా! వెనుకేసుకోస్తారా! అని ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ విషయంపై సర్పంచ్‌ని, కార్యదర్శనీ వివరణ కోరెందుకు చరవాణిలో మా మీడియా ప్రతినిధులు ప్రయత్నించగా వారి ఫోను బిజి వచ్చి వారు స్పందించలేదు.





# పేదలకు సిఎంఆర్ఎఫ్ వరం లాంటిది

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్**

*కాటారం, మే 8, ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేద కుటుంబాలకు వరం లాంటిదని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, కాటారం సబ్ డివిజన్ యూత్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్‌లు అన్నారు. బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌ల ఆదేశాల మేరకు కాటారం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. పేట సుప్రజకు రూ.12వేలు, అరిగెల మాధవి రూ.25వేలు, మాదరవేణి మల్లయ్యకు రూ.18వేలు, కంకణాల సాయి కుమార్ మహేష్‌కు రూ.18వేల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి పేదవాడి ఆరోగ్యం పట్ల



రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్ శ్రద్ధ చూపుతున్నారని, అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందలేని వారికి సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించి కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందించడం జరుగుతుందని వివరించారు. గత ప్రభుత్వాల హయంలో అయినవారికే ఈయొక్క పథకం వర్తించేదని పేదవారికి మాత్రం ఈయొక్క పథకం గూర్చి తెలియదని విమర్శించారు. రేగులగూడెం, దామెరకుంట, గుమ్మళ్లపల్లి ఎంపిటీసీలు బందం రాజమణి-లక్ష్మీనారాయణ, బాసాని రవి, ఎల్లయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కుడుదుల రాజబాపు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జేపిఎస్‌లను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి

*మహాముత్తారం, మే 8, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలో చేపట్టిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె సోమవారంకు 11వ రోజుకు చేరుకుంది. పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తామన్న ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలుపుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు బతుకమ్మను ఆడి నిరసన వ్యక్తం చేశారు. కాగా ఎంపిపి రత్నం సుబద్ర, యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, ఆయా గ్రామాల మహిళా సర్పంచ్‌లు పంచాయతీ కార్యదర్శులకు మద్దతు ప్రకటించారు.

## బతుకమ్మ ఆడి నిరసన వ్యక్తం చేసిన కార్యదర్శులు

*కాటారం, మే 8, ప్రభాతవార్త*




జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్దీకరణ కోసం చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారంతో 11వ రోజుకు చేరుకుంది. ఈమేరకు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు బతుకమ్మ ఆటలాడి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ..గత నాలుగు సంవత్సరాలుగా చాలీచాలనీ జీతాలతో వెట్టిచాకిరి చేస్తూ, గ్రామ పంచాయతీల అభివృద్ధికై, తమ కుటుంబాలను సైతం వదిలి కృషి చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా జాతీయ స్థాయిలో గ్రామ పంచాయతీలకు మంచి గుర్తింపు తీసుకు రావడం జరిగిందన్నారు. జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేసి తగిన గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి రాకేష్, రజిత, అపర్ణ, కృష్ణవేణి, సునీత, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి సునీల్ రెడ్డి పరామర్శ

*కాటారం, మే 8, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రానికి చెందిన బొంతల పోషయ్య ఇటీవల అనారోగ్యంతో మరిణించగా వారి కుటుంబ సభ్యులను బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పరామర్శించారు. మృతుని ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈపరామర్శలో వారివెంట బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్రప్రసాద్, గంట అంకయ్య, బొంతల రవీందర్, పూర్ణచందర్ తదితరులు ఉన్నారు.



## విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు

*మహాముత్తారం, మే 8, ప్రభాతవార్త*



విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఉండేందుకు గాను సోమవారం విద్యుత్ సిబ్బంది చర్యలు చేపట్టారు. ఈమేరకు మండలంలోని కోనంపేట 11కేవి విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మలను కోనంపేట నుండి ఆజంనగర్ వరకు తొలగింపజేశారు. ఈకార్యక్రమంలో లైన్‌మెన్ పుట్టపాక తిరుపతి, జేఎల్ఎం మణికంటి సురేష్, కాటర్ పెర్మల్ల సురేష్ ఉన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి విరాళం అందజేత

*కాటారం, మే 8, ప్రభాతవార్త*



కాటారం మండల కేంద్రంలోని గారెపల్లిలో గల భక్తాంజనేయ ఆలయ పునర్నిర్మాణానికి కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు రూ.21,000ని ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా ఆలయ పునర్నిర్మాణ కమిటీ బాధ్యులు సిఐ రంజిత్ రావును శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ పురోహితులు మాడుగుల నాగరాజు శర్మ ఆశీర్వచనం చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీ బాధ్యులు కొట్టె ప్రభాకర్, జక్కు మొగిలి, పసుల రామచంద్రం, చీమల రాజు, కొట్టె జనార్ధన్ తదితరులు ఉన్నారు.

## క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

**-ఎంపిపి పంతకాని సమ్మయ్య**

*కాటారం, మే 8, ప్రభాతవార్త*



ఈనెల 15నుండి 17వరకు జరిగే మండల స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని కొత్తపెల్లి వాలీబాల్ క్రీడాకారులను కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య కోరారు. వాలీబాల్ క్రీడాకారులకు బాల్, నెట్టును అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. క్రీడాకారులు క్రీడల్లో రాణిస్తే కీర్తి ప్రతిష్టలు వస్తాయని అదేవిధంగా శరీర ధృఢత్వం, మానసిక ఉల్లాసం కలుగుతుందని పేర్కొన్నారు. అనంతరం క్రీడాకారులతో కలిసి వాలీబాల్ ఆడారు. ఎంపిపితో పాటు క్రీడాకారులు తిరుపతి, అశోక్, కొమురయ్య, రాజు, రమేష్ రెడ్డి, కుమార్, నవీన్ తదితరులు ఉన్నారు.

## పంపిన ప్రతిపాదనలపై సమావేశం

*మహాముత్తారం, మే 8, ప్రభాతవార్త*

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రధాన మంత్రి ఆదర్శ్ గ్రామీణ్ యోజన పథకం కింద గత సంవత్సరం అక్టోబర్ నెలలో తయారు చేసి పంపిన ప్రతిపాదనలపై ఎంపిపి రత్నం సుబద్ర అధ్యక్షతన సోమవారం అత్యవసర సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. సర్పంచ్‌లు, యంపిటీసీలు, పిఆర్, ఆర్‌డబ్ల్యుఎస్, విద్యుత్ ఏఈఈలతో చర్చించి అత్యవసరమైన పనులకు ప్రతిపాదనలు తయారు చేసినట్లు మహాముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు తెలిపారు.

# నాటిన ప్రతి మొక్క బతికే విధంగా చూడాలి

**-ఉపాధి కూలీల రేటు పెరిగేలా చర్యలు చేపట్టాలి**

**-ప్రత్యేకాధికారి సంజీవరావు, యంపిడిఓ శంకర్ నాయక్**

*కాటారం, మే 8, ప్రభాతవార్త*

నాటిని ప్రతి మొక్క బ్రతికే విధంగా సిబ్బంది చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం కాటారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా యంపిడిఓ, ప్రత్యేకాధికారి పలు సూచనలు చేశారు. ఉపాధి



కూలీల రేటు పెరిగేలా చర్యలు చేపట్టాలని, గ్రామంలో 200లకు పైగా కూలీలు పనికి వచ్చేలా చూడాలని తెలిపారు. మేడిపల్లి నుండి నస్తూర్‌పల్లి వరకు జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న ఎంఎల్‌ఏపి మొక్కలకు ట్రీ గార్డ్స్, సాసర్ చేసి నీరు పట్టేలా సాంకేతిక సహాయకులు చర్యలు చేపట్టాలని సూచించారు. రోజువారి కూలీల సంఖ్యను పెంచాలని, నర్సరీలలో మొక్కలు ఏపుగా పెరిగేలా నీటిని పట్టించాలని సూచనలు చేశారు. అదేవిధంగా మండలంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోళ్లు నిర్వహించడం జరుగుతుందని రైతులకు వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సెంటర్ నిర్వాహకులు చూసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధి ఏపిఓ నేరెడ వెంకన్న, టెక్నికల్ అసిస్టెంట్లు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# హనుమాన్ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి వడ్డేపల్లిలోని తన నివాసంలో పంచముఖ అంజనేయస్వామి మహా అభిషేకం, భజన, మహాన్నదాన కార్యక్రమం సిద్దయోగ చైతాన్యనందస్వామిజీ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. ఈ మహా అభిషేక అన్నదాన వేడుకకు జిల్లా నలువైపుల నుండి సుమారు 2వేల పైచిలుకు అంజేయస్వామి మాలదారులు పాల్గొని అత్యంత భక్తి శ్రద్దలతో పూజ అభిషేక భజన కార్యక్రమాలు నిర్వహించి అన్నప్రసాదాలు స్వీకరించారు. మహా అభిషేక, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిస్వామిని రాకేష్‌రెడ్డి, కాషాయకండువాతో సత్కరించి పండ్లు తాంబూలం ఇచ్చి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ రాజేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, మొలుగూరి బిక్షపతి, బిజెపి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, కుసుమ సతీష్, 59వ డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్‌రెడ్డి, 2వ డివిజన్ కార్పొరేటర్ రవినాయక్, సీనియర్ నాయకులు బైరీ శ్రావణ్, మాజీ కార్పొరేటర్ మిద్దె బాబు, సర్పంచ్ శ్రీరాంరెడ్డి తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.






## భారతదేశంలో పౌరులందరికి భారత రాజ్యాంగ గ్రంధాన్ని ఉచితంగా పంపిణీ చేయాలి

రాయపర్తి, మే 8, ప్రభాతవార్త



ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపకులు డా.విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు రాయపర్తి మండలం తహసీల్దార్ సత్యనారాయణకి వినతిపత్రం అందజేస్తూ భారతదేశంలో ప్రతి పౌరునికి భారత రాజ్యాంగ గ్రంధాన్ని ఉచితంగా పంపిణీ చేయాలని తహసీల్దార్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండలం డీఎస్పీ అధ్యక్షులు గారె వెంకటస్వామి, కొత్తూరు మల్లేషన, బూడిద అశోక్, కందుకూరి మదు, మనోజ్ ఎల్లయ్య, పూల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులపై శ్రద్ధ వహించాలి

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

భద్రాచలం, ప్రభాతవార్త : జేఈఈ, నీట్ మెయిన్స్ అడ్వాన్స్ కోచింగ్ కొరకు శిక్షణ తీసుకుంటున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పిల్లలపై దృష్టి సారించి వెనుకబడిన సబ్జెక్టుల పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు అన్నారు. సోమవారం భద్రాచలంలోని సిఒఈ కళాశాలలో జేఈఈ మెయిన్స్ లలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థినిలకు కోచింగ్ ఇస్తున్న ఫ్యాకల్టీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలకు ఏ సబ్జెక్టులపై అనుమానం ఉందో ఆ సబ్జెక్టులపైన మక్కువ కలిగేలా ఫ్యాకల్టీలు గుర్తించాలని, సబ్జెక్టులపై ఉన్న భయాన్ని పోగొట్టాలని, మీరు కోచింగ్ ఇస్తున్న సబ్జెక్టు పిల్లలకు అర్థమయ్యే రీతిలో చెప్పాలని, పిల్లలు టెన్షన్ పడకుండా చూడాలని, విద్యార్థినీలు ఏ సబ్జెక్టులో అయితే వెనుక బడి ఉన్నారో అందుకు ఫ్యాకల్టీనే బాధ్యత వహించాలని అన్నారు. విద్యార్థినిలు తప్పనిసరిగా స్కిల్ నైపుణ్యాలు బయటపడేలా సంబంధిత ఫ్యాకల్టీలు వారి యొక్క ఆలోచన విధానాన్ని బట్టి వారు టెన్షన్ పడకుండా కోచింగ్ ఏవిధంగా అర్థం చేసుకుంటున్నారో ఫ్యాకల్టీలు గమనించి పిల్లలు యొక్క మనోభావాలను అర్థం చేసుకొని, వారు పరీక్షలకు ఎటువంటి సంకోచం లేకుండా హాజరయ్యేలా చూడాలని, విద్యార్థినిలలో దాగి ఉన్న ప్రతిభను బయటకు తీయాలంటే వారి యొక్కగతంలో రాసిన సబ్జెక్టులు పరిశీలించి పిల్లల యొక్క వీక్ పాయింట్ గమనించాలని, ఏ పిల్లలైతే బాగా అర్థం చేసుకుని పరీక్షలకు సిద్ధమవుతారో ఆ పిల్లల చేత తోటి పిల్లలకు సలహాలు, సూచనలు అందే విధంగా చూడాలని, ఒక నెలలో వీక్ సబ్జెక్టులన్నీ పిల్లల చేత కవర్ చేయాలని, జూన్, జూలైలో వీక్ సబ్జెక్టులు కవర్ చేస్తే తప్పనిసరిగా పిల్లలు బాగా ఇంప్రూవ్ అయి పరీక్షలు బాగా రాసి రిజల్ట్ బాగా వచ్చే అవకాశం ఉంటుందని, అందుకు తగ్గ బోధన విద్యార్థినిలకు సంబంధించిన ఫ్యాకల్టీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 90శాతం రిజల్ట్ వచ్చేలా చూడాలన్నారు. జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో క్వాలిఫై అయిన విద్యార్థులు యొక్క ఫోటోలు ప్రత్యేకంగా ప్లెక్సీ తయారు చేయించి మార్పులతో సహా కళాశాల ముందు ప్రదర్శించాలని ప్రిన్సిపల్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఆర్‌సిఒ గురుకులం డేవిడ్‌రాజ్, కళాశాల ప్రిన్సిపాల్ దేవదాస్, ఫ్యాకల్టీలు వసంతకుమారి, కృష్ణ, కనకయ్య, హేమచందర్, వెంకటేశ్వర్లు, మాధవి, రెహానా, శ్రీజ, అన్నమయ్య, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కారానికి చొరవ తీసుకోవాలి

**- కలెక్టర్ అనుదీప్**

కొత్తగూడెం, మే 8 - ప్రభాతవార్త: ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కలెక్టర్ అనుదీప్ అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు స్వీకరించారు. పెండింగ్ ప్రజావాణి ధరఖాస్తులను అనుసరించి పర్యవేక్షణ చేయాలని డీఆర్వో అశోక్ చక్రవర్తిని సూచించారు. ముల్కలపల్లి మండలం తిమ్మంపేటకు చెందిన కోండ్రు వంశీ వినయ్, అశ్వారావుపేటకు చెందిన వ్యక్తి, అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టిపంపు గ్రామానికి చెందిన వసంతరావు, లక్ష్మీదేవిపల్లి మండలం సాటివారిగూడెంకు చెందిన కొప్పుల పద్మలు తమ విజ్ఞప్తులు అందించారు. వీటితో పాటు మరికొన్ని ధరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అనుదీప్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

**- టిఎంపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు గారె వెంకటేష్**

రాయపర్తి, మే 8, ప్రభాతవార్త: వడగళ్ల వానతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని టీఎంపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గారే వెంకటేషనమాదిగ డిమాండ్ చేశారు. సోమవారం రాయపర్తి మండల కేంద్రంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారీగా కురిసిన అకాల వర్షానికు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసి ముద్దయి మొలక వచ్చాయని, ఆరుకాలం కష్టించి పండించిన పంటలు తడవటం వలన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వరి ధాన్యం మొత్తం నీటిపాలు అవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని చెప్పారు. ప్రభుత్వ అధికారులకు ముందుచూపు లేక కొనుగోలు కేంద్రాలలో పంటలు తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడంతో ధాన్యం తడిసి మొకల వచ్చిందని అన్నారు. తాలు పేరుతో తరుగులేకుండా రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం రైతులకు అండగా ఉండాలని, లేని యెడల రైతులకు సమీకరించి రైతు ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా ఇంచార్జి బూరపాక శ్రీనివాస్, ఆకులపల్లి చేరాలు, ఎరువుల వెంకట సాయిలు, వంగాల రాజకుమార్, చిన్నపాక రాజేందర్, ఇటుక కుమార్, మచ్చ సురేష్, రాయకంటి ఉప్పలయ్య, జీడి మధుకర్, బోనగిరి బుచ్చయ్య, రామిండ్ల రాజకొమురు, తాటికాయల సంపత్, మారాపెల్లి మారయ్య, అశోక్, రుద్రవరం మదర్, ప్రభాకర్, సుధాకర్ పాల్గొన్నారు.



## నేటి సాయంత్రంలోగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల్లో విధుల్లో చేరాలి

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**

కొత్తగూడెం, మే 8 - ప్రభాతవార్త:



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సేవలు క్రమబద్ధీకరించాలని, సమ్మెలో పాల్గొన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఈ నెల 9వ తేదీ మంగళవారం సాయంత్రం 5 గంటల్లోగా ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు విధుల్లో చేరాలని జిల్లా కలెక్టరన అనుదీప్ అన్నారు. సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరాలని సోమవారం ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు మేరకు 9వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా విధుల్లో చేరే అంశంపై పంచాయతీ కార్యదర్శులు సమ్మె విరమించి విధులకు హాజరుకావాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 9వ తేదీ మంగళవారం సాయంత్రం 5 గంటల్లోగా విధులకు హాజరుకాకపోతే ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ అవకాశాన్ని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పరిగణలోకి తీసుకొని విధుల్లో చేరాలని చెప్పారు.

# అకాల వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలి

**- సిపిఐఎంల్ న్యూడెమాక్రసీ, అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్**



**నర్సంపేట, మే 8, ప్రభాతవార్త**

గత నెల రోజులుగా కురుస్తున్న వడగండ్ల వానలకు అకాల వర్షాలకు మొక్కజొన్న వరి మిర్చి పూర్తిగా దెబ్బతిన్నాయని పెట్టిన పెట్టుబడులు రాక రైతులు అప్పుల ఊబిలో కూరుకొని పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారని పెట్టిన పెట్టుబడులు రాకపోవడంతో రైతాంగం ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లు ఒక దౌర్భాగ్యమైన స్థితి నేటి బంగారు తెలంగాణ రాష్ట్రంలో నెలకొందని దెబ్బతిన్న పంటలను పరిశీలించడానికి స్వయంగా పర్యటించి ఎకరాకు పదివేల రూపాయల చొప్పున నష్టపరిహారం నెలలు గడుస్తున్న అటువైపుగా చర్యలు ఏమి ప్రారంభిచ లేనట్లుగా ఉందని తక్షణమే రైతాంగాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన బాధ్యత నేటి రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్నదని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఎలకంటి రాజేందర్, అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకెఎమ్ఎస్ డివిజన్ అధ్యక్షులు గట్టి కృష్ణలు మాట్లాడుతూ రూమ్ నగరం అంత తగలబడి పోతూ ఉంటే రాజు ఫీడ్ వాయిస్ కూర్చున్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఉన్నదని రాష్ట్రంలో దాదాపు ఐదు లక్షల ఎకరాలలో అకాల వడగండ్ల వర్షాలతో పంటలు దెబ్బతింటే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటూ ఉంటే నిస్సిగ్గుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించి తడిసి అన్ని రకాల వడ్లకు మద్దతు ధరణి కేటాయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొనసాగుతున్న రైతుల ఆత్మహత్యలు తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల వెంకటస్వామి, రఘుశాల సుమన్, బొమ్మెర బిక్షపతి, బర్గెల కుమార్, మల్లయ్య, మార్కండేయ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# దూర ప్రాంతాలకు సరుకులను విక్రయిస్తే రవాణా ఖర్చులు



**దుగ్గొండి, మే 8, ప్రభాతవార్త**

రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన సరుకులను దూర ప్రాంతాలకు వెళ్లి విక్రయిస్తే రవాణా ఖర్చులు అధికం అవుతాయని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని నాచినపల్లి వెంకటాపురం మండల కేంద్రంలో సోమవారం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు వ్యాపారస్తుల వద్ద సరుకులను విక్రయిస్తే తూకంలో మోసాలు జరుగుతాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ దేశంలో ఎక్కడ లేని విధంగా రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అండగా నిలుస్తున్నారన్నారు. రైతులు పండించిన పంటలు ఎక్కడనూనా అమ్మకాలు కొనుగోలు చేసుకోవచ్చున్నారు. రైతులు అధైర్యపడకుండా ఉండాలని మద్దతు ధర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా ఉండాలని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతుందన్నారు. నాణ్యమైన సరుకులకు గిట్టుబాటు ధర కల్పిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రతి రైతును ఆదుకుంటుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, ఎంఆర్వో సంపత్‌కుమార్, నోడల్ అధికారి నాగ నారాయణ, సొసైటి చైర్మన్లు సుకినె రాజేశ్వర్‌రావు, బట్టు పైడయ్య, ఊరటి మైపాల్‌రెడ్డి, సర్పంచ్ మోడెం విద్యాసాగర్, డైరెక్టర్లు చిరంజీవి, శ్రీనివాస్, ఎడ్ల చందర్‌రావు, యాపచెట్టు బాబు, బిక్షపతి, రాజయ్య, వీరేశం, ఓంకార్, సుధాకర్, కూస రమేష్, రాజాబాబు, రవి, పల్నాటి కేశవరెడ్డి, కామిశెట్టి ప్రసాద్, హింగె రవి, ఎఇవోలు హనుమంతు, మోడెం విశ్వశాంతి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతంగా జరగాలి



**చెన్నారావుపేట, మే 8, ప్రభాతవార్త**

పాఠశాల అభివృద్ధి పనులు వేగవంతంగా జరగాలని మండల నోడల్ అధికారి సృజన్‌తేజా అన్నారు. ఈ మేరకు స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో సోమవారం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులచే సమావేశం ఏర్పాటు చేశారు. వివిధ గ్రామాల్లో చేపట్టిన మన ఊరు మనబడి అభివృద్ధి పనులపై సమీక్షా కొనసాగించారు. ఆయా పాఠశాలల పురోగతి ఎలా ఉందో అందుకు సంబందించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిరేశించిన గడువు లోపు పనులు పూర్తి అయ్యేలా చూడాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం అవుతూ పనులు చేయించాలన్నారు. అలాగే పనుల పురోగతి ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ ఫ్లోరెన్స్, ఆయా పాఠశాలల హెచ్ఎంలు ఎంఆర్‌సి, ఎంఆర్‌సి సిబ్బంది సిఆర్‌పిలు పాల్గొన్నారు.

# రేపు హనుమాన్ శోభయాత్ర



**నల్లబెల్లి, మే 8, ప్రభాతవార్త**

నల్లబెల్లి మండల కేంద్రంలో హనుమాన్ దీక్షపరులు బుదవారం రోజున శ్రీసీతారామచంద్ర దేవాలయం నుంచి హనుమాన్ దేవాయలం వరకు నిర్వహించే నగర సంకీర్తన శోభయాత్రను జయప్రదం చేయాలని నల్లబెల్లి హనుమాన్ దీక్షాపరులు కోరారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ హనుమాన్ నగర సంకీర్తన నిర్వహించేందుకు హనుమాన్ దీక్ష పరులు హిందు బంధువులంతా ఐక్యమత్యంతో ముందుకు రావాలన్నారు. బుదవారం ఉదయం 8గంటలకు మండల కేంద్రంలోని శ్రీరామచంద్రస్వామి దేవస్థానం నుండి గ్రామ రహదారుల గుండా హనుమాన్ దేవాలయం వరకు యాత్ర సాగుతుందన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. కావున ఈ యాత్రకు మండలంలోని అన్ని గ్రామాలకు సంబందించిన హనుమాన్ దీక్షాపరులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి, కొత్తపెల్లి రాంనర్సయ్య, తడుక వినయ్, మేకల నరేష్, విజయ్, ప్రవీణ్, కిరణ్, బిక్షపతి, రాజు, నగేష్, సిద్దు, కార్తిక్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

# మభ్యపెట్టే ఎన్నికల రాజకీయాలను తిప్పికొట్టాలి

**-ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**




**నర్సంపేట, మే 8, ప్రభాతవార్త**

ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు పాలక పార్టీలు ప్రజలను మభ్యపెడుతూ మోసపూరితంగా వివరిస్తున్నారని వారి పట్ల ప్రజల్ని అప్రమత్తం చేయాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఈ క్రమంలో పార్టీ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జూన్ 4, 5, 6వ తేదిల్లో నర్సంపేట పట్టణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ కమిటీ సమావేశం గాజుల వెంకటయ్య అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్‌లో జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో అనేక ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని ఆదుకోకుండా అష్టకష్టాలు పండించిన ఇచ్చిన హామీలు అమలు చేయకుండా వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రజల్ని మభ్యపెడుతూ బూర్జువా పాలక ప్రతిపక్ష పార్టీలు రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు నాగెల్లి కొమురయ్య, వంగల రాగసుధ, డివిజన్ కార్యదర్శి మమ్మద్ రాజాసాహెబ్, జిల్లా కుమారస్వామి, తడక కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.

# భారతిహోళీకేరిని కలిసిన నల్ల భారతి



**నర్సంపేట, మే 8, ప్రభాతవార్త**

తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బీఆర్‌టియు అనుబంధం రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరి, కమీషనర్ భారతి హోళీకేరిని అమీర్‌పేటలోని వారి కార్యాలయంలో కలిసి సమస్యలపై చర్చించి వినతిపత్రం ఇచ్చారు. కలిసిన వారిలో నల్ల భారతితో పాటు రాష్ట్ర కోశాధికారి ఎం. వేదవతి ఉన్నారు.

# కాల్‌నాయక్‌తండాలో కంటివెలుగు శిబిరం



**చెన్నారావుపేట, మే 8, ప్రభాతవార్త**

మండలంలోని కాల్‌నాయక్‌తండా గ్రామంలో సోమవారం కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. రెండో విడుత కంటివెలుగులో భాగంగా చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ బాదావత్ రజిత వీరన్ననాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తమ గ్రామానికి కంటివెలుగు శిబిరం రావడం ఎంతో గర్వకారణమన్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారందరు శిబిరానికి వచ్చి కంటి పరీక్షలు చేసుకోవాలన్నారు. అలాగే వైద్య సిబ్బంది దీనిపై మరింత ప్రచారం చేసి కంటివెలుగు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు, తండావాసులు పాల్గొన్నారు.

# ములుగులో నేడు తెలుగు దేశం పార్టీ మినీ మహానాడు

**రెండు వేల మంది తో సమావేశం**
**కార్యకర్తల తరలింపుకు ఇంచార్జీల కృషి**
**సమావేశానికి హాజరుకానున్న కాసాని జ్ఞానేశ్వర్**
**ములుగు కో ఆర్డినేటర్ మండూరి సాంబశివ రావు**
**పార్లమెంట్ కో ఆర్డినేటర్ కొండపల్లి రాంచందర్ రావు**




**ములుగు, మే 8, ప్రభాతవార్త :** తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు శత జయంతి సందర్భంగా మంగళవారం జరిగే మినీ మహానాడు కార్యక్రమం ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్ ఫంక్షన్ హాలులో ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు పార్టీ నేతలు గత వారం రోజుల నుండి ములుగు లో తిష్టవేసి సన్నాహక సమావేశాలు నిర్వహిస్తూ మినీ మహానాడును విజయవంతం చేసేందుకు పాటుపడుతున్నారు. నేడు జరిగే ఈ సమావేశానికి సుమారు రెండు వేల మంది కార్యకర్తలను తరలించేందుకు మినీ మహానాడు ములుగు కో ఆర్డినేటర్ మండూరి సాంబశివ రావు, పార్లమెంట్ కో ఆర్డినేటర్ కొండపల్లి రాంచందర్ రావు పర్యవేక్షణలో ములుగు జిల్లా ఇంచార్జీ ఏర్ల వెంకన్న, నియోజకవర్గాల ఇంచార్జీలు భూక్య సునీత (మహబూబా బాద్), అడప నర్సింగా రావు (నర సంపేట), దారావత్ వెంకటేశ్ (డోర్నకల్), ముద్రగడ వంశీ (ఇల్లందు), మాధవీ లత (పినపాక), ఈసం శశిధర్ (భద్రాచలం) వారి పరిధిలోని నియోజకవర్గాల నుండి కార్యకర్తలు తరలించేందుకు కృషిచేశారు. గత వారం రోజులుగా ఆయా నియోజకవర్గాల ఇంచార్జీలు వారి పరిధిలోని గ్రామాలలో తిరుగుతూ ప్రజలను, టిడిపి అభిమానులను సమీకరించారు. ములుగు జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారి, పట్టణ కేంద్రంలో తెలుగు దేశం పార్టీ జెండాలు, బ్యానర్‌లు కట్టడంతో ములుగు ప్రాంతమంతా పసుపుమయం అయింది. మినీ మహానాడు కార్యక్రమం సందర్భంగా మంగళవారం రోజున ఉదయం ప్రేమ్‌నగర్ గట్టమ్మ వద్ద నుండి ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్ వరకు బైక్ ర్యాలీ చేపట్టడం, జెండావిష్కరణ కార్యక్రమం చేయడం, స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమావేసి నివాళులర్పించడం, అనంతరం పార్లమెంట్ ఇంచార్జ్ కొండపల్లి రాంచందర్ రావు అధ్యక్షతన సమావేశం కొనసాగుతుంది, సమావేశంలో ఏడాది కాలంలో చనిపోయిన టిడిపి కార్యకర్తలకు నివాళుర్పించడం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు.

# యువ సంఘర్షణ సభకు తరలిన కార్యకర్తలు

**జెండా ఊపి ర్యాలీ ప్రారంభం**
**కాంగ్రెస్ పాలనలోనే విద్యా,ఉద్యోగాలు**
**టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ పటేల్**



**ములుగు, మే 8, ప్రభాతవార్త :** చలో సరూర్ నగర్ యువ సంఘర్షణ సభకు ములుగు జిల్లా నుండి నిరుద్యోగ యువకులు మంగళవారం తరలివెళ్లారు. డిఎల్ఆర్ ఫంక్షన్ హాలు వద్ద జిల్లా సమన్వయ కమిటీ అధ్యక్షులు గొల్లపలి ్ల రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ పటేల్ జెండా ఊపి ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల కోసం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పోరాటం చేస్తునా ్నమని ఆయన తెలిపారు. మలిదశ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు అండగా ఉండేందుకే ప్రియాంక గాంధీ సమావేశానికి హాజరవుతున్నారని అన్నారు. రాష్ట్రంలో చదివిన చదువులకు కొలువులు రాక విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నారని ఆయన ఆవేదన చెందారు. మోడీ ప్రభుత్వం ఏటా 2 కోట్ల ఉద్యోగాలు, కేసిఆర్ ప్రభుత్వం ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెపి ్ప నిరుద్యోగులను మోసం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా అనుబంధ సంఘాలు, జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్**



**ములుగు, మే 8, ప్రభాతవార్త :** రైతుల సంక్షేమానికి ఊరూర ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తూ వారి అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కృషి చేస్తునా ్నరని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ములుగు లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సోమవారం పీఏసీఎస్ డైరెక్టర్లు, సీఈఓ మరియు రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత ్వం కొనుగోలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో ములుగు పీఏసీఎస్ సీఈఓ తిరుపతి, డైరెక్టర్స్ వేల్పూరి సత్యనారాయణ, బైకానీ సాగర్, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ములుగు నియోజకవర్గ ఇంచార్జీ కోగిల మహేశ్, సెంటర్ ఇంచార్జీ ఇమ్మడి అశోక్ మరియు రైతులు పాల్గొన్నారు.

## డీఎఫ్ఓను మర్యాదపూర్వకంగా కలిసిన గోవింద్ నాయక్



**ములుగు, మే 8, ప్రభాతవార్త :** ములుగు జిల్లా అటవీ శాఖ ప్రధాన అధికారి రాహుల్ కిషన్ యాదవ్ ను ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, రైతు బంధు అధ్యక్షులు పల్లా బుచ్చయ్య మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ములుగు జిల్లాలో గతంలో పనిచేసిన కిష్టాగౌడ్ బదిలీ కాగా ఆయన స్థానంలో కిషన్ యాదవ్ నియామకమయ్యారు. ఈ సందర ్భంగా వారు డిఎఫ్ఓను జిల్లా అటవీ శాఖ అధికారిని కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గరిగె రఘు, వైకుంఠం, గోవిందరావుపేట మండల ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్, లకావత్ చిరంజీవి, రమేష్, దేవేందర్ తదితర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం..

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**



**రేగొండ, మే 8, ప్రభాతవార్త**
రైతులు మేలు కోరే ప్రభుత్వం తెరాస ప్రభుత్వమని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. రేగొండ మండలకేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, ఎంపిపి పున్నం లక్ష్మి-రవి, జడ్పీటీసీ సాయిని విజయ-ముత్యం, యూత్ మండల అధ్యక్షుడు పేరాల ప్రశాంత్, రేగొండ సర్పంచ్ ఎడునూతుల నిషీధర్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ బొట్ల రవి సామ్రాట్, పోచంపల్లి ఎంపిటీసీ కేతిరెడ్డి ప్రతాపరెడ్డి, ఉపసర్పంచ్ గండి తిరుపతి, సోషల్ మీడియా మండల ఇంచార్జ్ దాట్ల రాజేందర్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ సామల పాపిరెడ్డి, రైతుబంధు జిల్లా కో-ఆర్డినేటర్ హింగే మహేందర్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కోలేపాక భిక్షపతి, జిల్లా యూత్ నాయకులు వారణాసి అజయ్(అంజి), రేగొండ ఎంపిటీసీ మైస సుమలత-భిక్షపతి, రైతు సంఘం అధ్యక్షుడు ఏనుగు లింగా రెడ్డి, దమ్మన్నపేట ఎంపిటీసీ అయిలీ శ్రీధర్ గౌడ్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పట్టెం శంకర్, గండ్ర యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణులతో యువ సంఘర్షణ సభకు బయల్దేరిన దొంతి

**నర్సంపేట, మే 8, ప్రభాతవార్త**



నర్సంపేట నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ సరూర్‌నగర్ ప్రియాంక గాంధీ యువ సంఘర్షణ సభ ఇండోర్ స్టేడియం సాయంత్రం మూడు గంటలకు జరగనున్న సభకు కాంగ్రెస్ శ్రేణులతో దొంతి మాధవరెడ్డి పెద్ద ఎత్తున బయలుదేరారు.

# మహిళల అనందానికి అవదులు లేవు..

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణా తరగతులు ప్రారంభం..

### నర్మెట్ట మండలంలో 5 సెంటర్ల ఏర్పాటు..

ప్రభాతవార్త ప్రతినిధి, మే8, జనగామ : పల్లెటూరులో మహిళలకు ఉచిత కుట్టుమిషన్‌లను అందించడంతో మహిళల ఆనందానికి అవదులులేకుండా పోయింది. జనగామ జిల్లాలోని నర్మెట్ట మండలంలో బొమ్మకూర్, హన్మంతపూర్, అమ్మపూరం గ్రామాల్లో నిరుద్యోగ మహిళలకు, కుట్టు మిషన్‌లపై అసక్తి ఉన్న మహిళలకు మొత్తంగా 5 కుట్టు మీషన్ శిక్షణా శిభిరాలను సోమవారం ప్రారంభించారు. సీఎస్‌ఆర్ మరియు సెంటర్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మేంట్ సంస్థల ఆధ్వర్యంలో ఈశిక్షణ తరగతులను ఏర్పాటు ఇస్తారు. దీంతో ఉపాధి లేని మహిళలకు ఉపాధి లభిస్తూందని పలువురు మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈశిక్షణ తరగతులు 3మాసాల పాటు మహిళలకు ఉచితంగా సెంటర్‌కు 50 మంది చోప్పున శిక్షణలు ఇవ్వనున్నారు. శిక్షణ సమయంలో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం బోజనం సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని నిర్వహాకులు తెలిపారు. కావునా ఇట్టి కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొవాలని వారు కోరారు. కార్యక్రమంలో కుట్టు మిషన్ ట్రైనర్స్ రాజశేఖర్ రెడ్డి, మహేందర్‌రెడ్డి, బీంసింగ్, బాల్నే సరిత, బైరు నాగలక్ష్మీ, రమ్య, సుజాత, ఉన్నారు.





# బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగు దేశం పార్టీ

## రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయకేతనం

## కాసాని జ్ఞానేశ్వర్ నాయకత్వంలో టిడిపి బలోపేతం

## మినీ మహానాడు ములుగు కో ఆర్డినేటర్ సాంబశివ రావు



**ములుగు, మే 8, ప్రభాతవార్త :**
తెలుగు దేశం పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని మినీ మహానాడు ములుగు కో ఆర్డినేటర్ మండూరి సాంబశివరావు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి టిడిపికి ప్రాణం పోస్తూ పార్టీకి రాష్ట్రంలో తగిన గుర్తింపు తీసువస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి ప్రణాళికా బద్ధంగా ఆయన కృషిచేస్తున్నారని తెలిపారు. తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించి ఆయన ఆశయాలకు అనుగుణంగా, ప్రస్తుత టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాటుపడుతున్నారని తెలిపారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర ్యంలో ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటూ వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతున్నామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను కలుస్తూ, ప్రజలకు చేయగలిగేవే వారికి హామీలు ఇస్తున్నామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 17 పార్లమెంట్ పరిధుల్లో మినీ మహానాడు ప్రోగ్రాంలు నిర్వహించి మహానడు నాటికి పార్టీకి పునర్ వైభవం తీసుకురానున్నామని ఆయన వివరించారు. ఇప్పటి వరకు మహబూబ్ నగర్, సికింద్రాబాద్, హైదరాబాద్, ఖమ్మం, నిజాబాబాద్, కరీంనగర్ పార్ల మెంట్ నియోజకవర్గాల్లో మినీ మహానాడు కార్యక్రమాలు నిర్వహిస్తూ కార్యకర్తల్లో నాయకుల్లో నూతన ఉత్సా హం నింపుతున్నారని ఆయన తెలిపారు. తాను రాష్ట్రంలో దాదాపు అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో పర్యటిస్తూ పార్టీని ప్రజల్లోకి తీసుకెళుతున్నానని ఆయన పేర్కొన్నారు. ములుగులో జరిగే మినీ మహానాడు ప్రోగ్రం సందర్భంగా ములుగు జిల్లాలోని మంగపేట, గోవిందరావుపేట మండలాల్లో పర్యటించినట్లు తెలిపారు. అలాగే ఖమ్మం జిల్లాలోని పినపాక, నర్స ంపేట నియోజకవర్గం, మహబూబాబాద్, డోర్నకల్ తదితర నియోజకవర్గాల్లో పార్టీ ఇంచార్జీలతో కలిసి పర్యటించి మినీ మహానాడుకు ప్రజలను సమీకరించినట్లు సాంబశివ రావు తెలిపారు.

# ఇండ్ల పట్టాలు పంపిణి చేసిన ర్యాష ప్రభుత్వం

## చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
కార్మిక దినోత్స వం సందర్భంగా మే నెల 1వ తేది నుండి 31వ తేది వరకు నిర్వహిస్తున్న కార్మిక ఉద్యోగ సంక్షేమ మాసోత్స వ కార్యక్రమములో భాగంగా సోమవారం 31వ డివిజన్ పరిధిలోని దీన్‌దయాల్ నగర, జ్యోతిరావుపూలే కాలనీలలో నివసిస్తున్న అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు ఇండ్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వారి యొక్క కుటుంబ పరిస్థితులను, ఆర్థిక, ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ నిరుపేదలకు గూడు నీడ కల్పించాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ జీవో నెంబర్ 58ను ప్రతిష్టాత్మకంగా చేపట్టారన్నారు. గుడిసెవాసుల నలబై ఏళ్ల నిరీక్షణను తీర్చిన కేసీఆర్ అగాహన లేక చాలా మంది గుడిసెవాసుల దరఖాస్తు చేసుకోవడం లేదు. క్షేత్రస్థాయిలో నిరుపేదలకు అవగాహన కల్పించేందుకే గుడిసెవాసుల ప్రాంతాల్లో పర్యటిస్తున్నా. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం పాటు పడుతుందని తెలిపారు. ప్రభుత్వం స్థలంలో ఇల్లు నిర్మించుకున్న వారికి జీవో నెంబర్ 58 ద్వారా ఇళ్ల పట్టాలు పంపిణి చేసినట్లు అదేవిధంగా కాలనీలలో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంకా అనేక మంది ప్రభుత్వ స్థలాలలో ఇల్లు నిర్మించుకున్న వారు ఈ నెల 31వ తేది లోపు జీవో నంబర్ 58 ద్వారా దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వాసుచందర్, ఎంఆర్వో రాజకుమార్, స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, డివిజన్ అధ్యక్షులు వెంకన్న పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియెగం చేసుకోవాలి

## సొసైటి కమిటీ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి

**మాముసూర్ ప్రభాతవార్త మే 08:**
దర్గా కాజీపేట సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ములకల గూడెంలో తెరాస వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్న పేల ఎమ్మెల్యే అరూరి రమేష్ అదేశానుసారం సొసైటీ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ వనంరెడ్డి మాట్లాడుతూ రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతును రాజు చేయడమే లక్ష్యంగా దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమల చేస్తున్నారన్నారని వెల్లడించారు. మొదటిరకం వరి ధాన్యానికి 2060, రెండవ రకానికి 2040 చొప్పు ప్రభుత్వమే నేరుగా రైతుల ఖాతాలో వేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మాదాసు బాబు, మండల వ్యవసాయ అధికారి కవిత ఎ.ఈ.వో సొసైటీ డైరెక్టర్లు ములకలగూడెం, నరసింహుల గూడెం, కొండపర్తి, వనమాల కనపర్తి గ్రామాల ప్రజాప్రతినిధులు బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బాధితులకు న్యాయం చేయడమే పోలీసుల కర్తవ్యం

## -జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్



**మహబూబాబాద్, మే8, ప్రభాతవార్త**
బాధితులకు భరోసాగా నిలబడి వారికి న్యాయం చేయడమే పోలీసుల కర్తవ్యం అని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా వివిధ మండలాల నుండి వచ్చిన పిర్యాదులను స్వీకరించి వాటి పరిష్కారానికై సంబందిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. ప్రతిరోజు ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రజల రక్షణ కోసమే అనునిత్యం పోలీసులు పనిచేస్తున్నారని, సమస్యలు పరిష్కరించడంలో పోలీసులు ముందుండి ప్రజలకు న్యాయం జరిగేలా చూడడమే పోలీసుల ప్రధాన కార్తవ్యం అన్నారు. బాధితుల పిర్యాదుపై విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఎస్పి ఆదేశించారు.

# క్యాంప్ స్కూల్ పూర్వవిధ్యార్థుల ఆత్మీయ సమ్మేలనం



**మాముసూర్ ప్రభాతవార్త మే 08:**
మాముసూర్ క్యాంప్ ప్కూల్ 2002.03 జెడ్‌పిహెచ్‌ఎస్ పూర్వ విధ్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సిహెచ్ దేవేందర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యాపకులు రాంనర్స య్య, వెంకటరామయ్య, సూర్యనారాయణ, కుమారస్వామి, రాజేందర్, చలపతి రావు, రామ్మూర్తి, ఉడయ్ కుమార్, అబ్రహంలు పాల్గొన్నారు. మొదట సరస్వతి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తదనంతరం విధ్యార్థిని విధ్యార్థులు ఒకరికి ఒకరూ పరిచయాలు చేసుకుని స్కూల్ వయసులో అనుభవించిన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆ తర్వాత విధ్యాబుధ్ధులు నేర్పిన అధ్యాపకులకు ఘనంగా సన్మానాలు నిర్వహించి పాదాభివందనాలు చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దంపతులు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
వరంగల్ ఏనుమాముల మార్కెట్ చైర్మన్ 34వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి భాగ్యలక్ష్మి కుమారస్వామి సోదరుడి కుమారుడి వివాహం ఓ ప్రైవేటు హాల్లో వైభవంగా జరిగింది. ఈ వివాహ మహోత్స వానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతులు హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించి వారికి వస్త్రాలను బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి పసునూరి దయాకర్, తెలంగాణ రాష్ట్ర రైతు విమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి తదితరులు హాజరైన నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.



## రైతులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**



వరంగల్ జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వడగండ్ల వానతో రైతులు తడిసిన ధాన్యంతో దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. ముఖ్యంగా తడిసిన వరి, మొక్కజొన్న మిర్చి పంటలకు మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యకు లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అజ్మీర వెంకట్ మాట్లాడుతూ దేశానికి అన్నంపెట్టే రైతన్న పండించిన పంటలు వరి మొక్కజొన్న, మిర్చి, పంటలు రాళ్ల వర్షం పడటంతో తీవ్రంగా నష్టపోవడం జరిగిందని రైతుల కళ్లలో కన్నీళ్లు తప్ప ఎలాంటి లాభం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తక్షణమే ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని గ్రామాల్లో ఐకేపి సెంటర్లను తెరిచి ధాన్యాలను కొనుగోలు చేసి తగిన మద్దతు ధర ప్రకటించకపోతే రైతులను సమీకరించి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిహెచ్ జిల్లా నాయకులు మాలోతు వెంకన్న రవి, నాయక్, సురేష్‌నాయక్, కృష్ణమూర్తి మహేందర్‌నాయక్, పాల్గొన్నారు.

## మాల దారణలతో హిందూ ధర్మం రక్షంచ బడుతుంది

### మాలదారణలు దైవానికి చేరువయ్యే మార్గాలు

### వరంగల్ తూర్పు బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్



**వరంగల్ ప్రభాతవార్త మే 08:**

మాల దారణలతో దైవనికి దగ్గర కావడమే కాకుండా హిందూ ధర్మం రక్షంచ బడుతుందని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ కుసుమ సతీష్ అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి తన నివాసంలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి మహా అభిషేకం, భజన, మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మహా అభిషేక, అన్నదాన వేడుకకు జిల్లా నలువైపుల నుండి సుమారు 2 వేల పైచిలుకు ఆంజనేయ స్వామి మాలధారులు పాల్గొని అత్యంత భక్తి శ్రద్దలతో పూజ, అభిషేక, భజన కార్యక్రమాలు నిర్యహించి అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ వేడుకలకు మాజీ మేయర్ రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, జైపాల్, బిజెపి సినియర్ నాయకులు ఎర్రబెల్లి ప్రధీస్ రావు, 59వ డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి, 2వ డివిజన్ కార్పొరేటర్ రవి డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి, 2వ డివిజన్ కార్పొరేటర్ రవి నాయక్, సీనియర్ నాయకులు బైరీ శ్రావణ్, మాజీ కార్పొరేటర్ మిద్దె బాబు, సర్పంచ్ శ్రీరాం రెడ్డి తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యు.సి.సి.ఆర్.ఐ ఆధ్వర్యంలో మేడే వారోత్సవాలు

### కార్మికుల పై పెత్తందారీ వ్యవస్థ తీరు మారాలి

### కార్మికుల ఏకమై ముందుకు నడువాలి

### ఐటీ పని గంపలను తగ్గించాలని డిమాండ్

### రాష్ట్ర కార్యదర్శి వెంకటాద్రి

**వేలేరు ప్రభాతవార్త మే 08:**



కార్మిక వారోత్స వాల్లో భాగంగా మనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని కన్నారం గ్రామంలో యు.సి.సి.ఆర్.ఐ.ఎం.ఎల్ పార్టీ కార్యాలయాన్ని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జోయిన వెంకటాద్రి ప్రారంభించగా,సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోల్పోయిన ముత్తయ్య జిండా ఆవిష్కరణ చేశారు. ఈ సమావేశం ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మార్క వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చేసిన పోరాటంలో కార్మికుల పనిగంటలు తగ్గించాలని చికాగో నగరంలో చేసిన పోరాటంలో ఎంతో మంది కార్మికులు చిందిన రక్తమే ఏరులై పారి ఎర్రజెండా అయి ప్రపంచ నలుమూలల పుట్టుకొచ్చిందిని తెలియజేశారు. భూసామ్య, పెట్టుబడిదారుల వ్యవస్థ, బూర్జువ వ్యవస్థలల్లో కార్మికులు నలిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులను బానిరసలుగా చూడటం మానేసి మనలాంటి మనుషులేనని ఐటీ రంగాల్లో ఉద్యోగులను ఆయా సంస్థలు ఓవర్ టైం డ్యూటి చేపించి ఉద్యోగుల ఆరోగ్య క్షీణతకు విముక్తి పొందే వరకు ఉద్యోగులకు వెన్నంటే ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ రంగాను ప్రైవేటీకరణ చేస్తూ కార్మికుల పొట్ట కొట్టే ప్రయత్నంలో ప్రభుత్వాలు నడుచుకుంటున్నాయని తెలియజేశారు. దేశ ప్రజల కార్మికుల సమస్మలపై ఎప్పటికీ పోరాడుతూనే ఉంటామని ఇట్టి పోరాటానికి సరైన మార్గం కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు, టి నాగిరెడ్డి ఏర్పాటుచేసిన నడిపిన తెలంగాణ సాయధ పోరాట మార్గమే సరైనదని దీన్ని ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ప్రతీ కార్మికులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ ఓపిడిఆర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ దండా లింగయ్య, గ్రామీణ పేదల సంఘం ప్రతీ కార్మికులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య హక్కల పరిరక్షణ సంస్థ ఓపిడిఆర్ రాష్ట్ర కార్యవర్గ సబ్యులు కామ్రేడ్ దండా లింగయ్య, గ్రామీణ పేదల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కర్యదర్శి కామ్రేడ్ మొగిలిచర్ల వీరస్వామి, హనుమకొండ ప్రజాస్వామ్య హక్కుల పరి రక్షణ సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా గ్రామీణ పేదల సంఘం జిల్లా అద్యక్షులు కామ్రేడ్ పొన్నాల సమ్మయ్య, ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ ప్రధాన కార్యదర్శి కమ్రేడ్ కల్తీ లెనిన్, నవోదయ కళాకారులు బాలకృష్ణ, చంద్రమోహన్, సత్యనారాయణ, పాపారావు, గ్రామంలోని ప్రజలు, మహిళల పాల్గొన్నారు.

## రాజ్యాధికారం కొట్లాడితేనే వస్తుంది

### రాజ్యాధికారం ఎవ్వడు ఇవ్వడూ మనమే సాధిచుకోవాలి

### బీసీలు ఏకీకృతం కావాల్సిన సమయం ఆసన్నమైంది

### అల్లం నాగరాజు ప్రముఖ న్యాయవాది

**వరంగల్ ప్రభాతవార్త మే 08:**



బీజీలు ఏకాతాటిపైకి వన్తే త్యరలోనే తెలంగాణ రాష్ట్రంలో రాజ్యమేలడం సాధ్యం అవుతుందని బిసి నాయకులు ప్రముఖ న్యాయవాది అల్లం నాగరాజు అన్నారు. మే 10న వరంగల్ ఐక్య వేదిక సమావేశానికి ఉమ్మడి జిల్లా నుండి బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని తమదైన ఆలోచనలు అభి ప్రాయాలను సూచించాలని కోరారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి వర్యులు బిజెపి హుజురాబాద్ శాసనసభ్యులు ఈటెల రాజేందర్ పాల్గొంటారని తెలిపారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్న భారతదేశాన్ని నడిపే మూల స్తంభాలైన న్యాయ వ్యవస్థ, మీడియా, అధికార వ్యవస్థ, చట్టసభలో బీసీలకు ప్రాతినిధ్యం నేలికీ అరకొరగానే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగా అగ్రవర్గాల చేతిలో ఉన్న ప్రస్తుత వ్యవస్థలో ప్రక్షాళన చేపట్టినప్పుడే అట్టడుగు వర్గాలకు న్యాయం చేకూరుతుందన్నారు. ప్రస్తుత వ్యవస్థను ప్రక్షాళన చేయాలంటే బీసీలు, అణగారిన వర్గాలు తమ చేతిలో ఉన్న ఓటు ద్వారానే అధికారాన్ని చేజట్టి మిగతా వ్యవస్థలను ప్రభావితం చేయాలనీ చేయగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలనీ విజ్ఞప్తి చేశారు.




## నేరాలపై షీ టిమ్ అవగాహానా సదస్సు

### ..షీ టీమ్ ఎస్ ఐ విద్యాసాగర్






**వరంగల్ క్రైం ప్రభాతవార్త మే 08:**

నేరాలు అఘాయిత్యాట పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ సబ్ ఇన్స్పెక్టర్ కంచి విద్యాసాగర్ అన్నారు. మాస్టర్‌జి డీగ్రీ అండ్ పీజీ కాలేజీ హంటర్ రోడ్, హన్మకొండలో దాదాపుగా 300 మంది విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలుపై అయన మాట్లాడుతూ విద్యార్థులు ఈవ్ టీజింగ్ ర్యాగింగ్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి పోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలుపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వాద్యార్థులు ఎవరి నుండైన ఇబ్బందులకు గురైనప్పుడు, ఎవరైనా అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. షీ టీమ్ మొబైల్ నంబర్స్ సి.పి.వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నంబర్ 8712685270 కి పిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామని అన్నారు. విద్యార్థులు సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, లెక్చరర్ లతో పంచుకోవాలని, అలా పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డా.బి ప్రోలారం డైరెక్టర్ ఆచ్యుత్ రాజ్, షీ టీమ్ హెడ్ బిచన నీయక్, కానిస్టేబుల్ వంశీకృష్ణ, లెక్చరర్స్ సూర్యనారాయట ధనలక్మి తదితరులు హాజరయ్యారు.

## మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అరూరి

**హసన్‌పర్తి ప్రభాతవార్త మే 08:**

గ్రేటర్ వరంగల్ 2వ డి వంగపహడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్దన్న పేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సోమవారం ప్రారంభించారు. మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వమే మద్దతు ధర చెల్లించి మక్కల కొనుగోలు చేస్తుందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రతినిధులు డిపిజన్ నామకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.



జనగామ వార్త



# వయో వృద్ధుల పోషన ఫిర్యాదుల పోర్టల్ ప్రారంభం

**జనగామ, మే8 ప్రభాతవార్త :** వయో వృద్ధుల పోషన కొరకు ఫిర్యాదుల పోర్టల్‌ను జనగామ జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య ప్రారంభించారు. తెలంగాణా దివ్యంగుల వయోవృద్ధుల సంక్షేమ మరియు ట్రాన్స్‌జెండర్ శాఖ డైరెక్టర్ శైలజ సూచనల మేరకు (మేయింటెనెన్స్ అప్పిలు ట్రిబ్యునల్ చైర్మన్) వృద్ధుల పోషన ఫిర్యాదుల పోర్టల్, వాల్ పోస్టర్‌లను కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య లాంచరంగా ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..నిరాదరణకు గురైన తల్లి దండ్రులు లేదా వయోవృద్ధుల పోషణ సంరక్షణలు చూసుకొనటువంటి వారి పిల్లలపై ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జనగామ రెవెన్యూ డివిజనల్ అధికారి కె మన్సురి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిణీ జయంతి, ఉద్యానవనం అధికారిణి లతా, ఈడీఎం



దుర్గారావు తదితరులు ఉన్నారు.

# భారత రాజ్యాంగం ప్రతిపౌరుడికి అందించాలి



**రఘునాథపల్లి, మే8 ప్రభాతవార్త :** భారతదేశాన్ని నడిపిస్తూన్న రాజ్యాంగంపై ప్రజలకు అవగాహాన లేకనే పార్లమేంటరీ ప్రజాసౌమ్యం విఫలమైపోతుందని, కావున ప్రభుత్వాలు ప్రతిఒక్కరికి రాజ్యంగం అందించాలని ధర్మసమాజ్ పార్టీ జనగామ జిల్లా ప్రధానకార్యదర్శి ప్రభాకర్ మహారాజ్ అన్నారు. సోమవారం డీఎస్‌పీ పార్టీ ఆధ్వర్యంలో రఘునాథ్‌పల్లి డిప్యూటీ తహాసీల్దార్‌కు వినతి పత్రాన్ని అనందించారు. ఈమేరకు వారు మాట్లాడుతూ ప్రజాజీవివతం అన్ని రంగాల్లో అభివృద్ధి లేకా అదోగతి పాలవుతున్నాయని, భారత రాజ్యంగం ద్వారా ప్రజలకు అవకాశాలు ముందుకు పడేలా రాజ్యంగంలోని ప్రతి అంశం అందరికి తెలిసేలా రాజ్యంగం పుస్తకాలను ప్రభుత్వాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో మధు, రవి, కళ్యాణ్, కృష్ణమూర్తి, తిరుపతి, సుధాకర్ మాహారాజ్ ఉన్నారు.

# శ్రీవారికి వెండి పాదాలు అందజేత



**చిల్పూర్, మే8 ప్రభాతవార్త :** చిల్పూర్ మండలంలోని శ్రీబుగులు వెంకటేశ్వర స్వామికి సోమవారం హైదరాబాద్ రామంతపూర్‌కు చెందిన వెంకటరామ్‌రెడ్డి సదాదేవి, నవీన్ హరిత కుటుంబ సభ్యులు 392 గ్రాముల వెండితో శ్రీవారికి వెండి పాదాల తొడుగును అందించారు. ఈమేరకు ఆలయ కమిటీ సభ్యులు వాటిని స్వీకరించి స్వామివారి పాదాలకు తొడిగించారు. కార్యక్రమంలో ఈవో బి లక్ష్మిప్రసన్న, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్టపల్లి శ్రీదర్‌రావు, అర్చకులు రంగాచార్యులు సిబ్బంది ఉన్నారు.

# యువ సంఘర్షనకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**పాలకుర్తి, మే8 ప్రభాతవార్త :** హైదరాబాద్ సరుర్ నగర్‌లో పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే యూవ సంఘర్షణ సభకు ఏఐసీసీ అగ్రనాయకురాలు ప్రీయాంక గాంధీ హజరవుతున్న సభకు పాలకుర్తి నుండి కాంగ్రెస్ శ్రేణులు అధికసంఖ్యలో తరలివెళ్ళారు. ఇందులో టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్‌తో పాటు రాపాక సత్యనారాయణ, హామ్య నాయక్ వివిధ మండలాల నాయకులు అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, సురేష్ నాయక్, రామ్‌రెడ్డి, ప్రభాకర్, కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు.

# 42 కిలోలు ఉంటనే కొంటాం..



**స్టేషన్‌ఘన్‌పూర్ మే8 ప్రభాతవార్త :** ధాన్యం తూకం 42 కిలోల ఉంటనే కొంటాయని రైస్ మిల్లర్స్ బెదిరింపులకు పాల్పడుతూన్నారని రైతులు అందోళన చెందుతున్నారు. సోమవారం ఘనపూర్ డివిజన్ కేంద్రంలో ఏర్నాటు చేసిన కొనుగోలు కేంద్రంలో మిల్లర్ల తీరుపై ఆందోళన చెపట్టారు. బస్తాకు ఒక్క కిలో ఎక్కువగా ధాన్యం ఇస్తే కొనుగొలు చేస్తామని, లేదంటే కొనుగోలు చేయమని, లారీలు సైతం రానివ్వమని బెదిరింపులకు పాల్పడుతూన్నట్లు రైతులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి రైతులను బెదిరింపులకు పాల్పడుతూన్న రైస్ మిల్లర్‌లపై తగు చర్యలు తీసుకోని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఇంత విషం ఇస్తే హాయిగా చనిపోతామని అధికారులకు హెచ్చరికలు సైతం జారీ చేశారు. ఇందులో రైతులు కుమారస్వామీ, ఊరడి బిక్షపతి, చేపురి ప్రభుధాస్, ఆకుల జనార్థన్, వార్డు సభ్యులు శోభన్ బాబు, సీసీ ఉమ ఉన్నారు.

# యువ సంఘర్షణ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు



**జనగామ టౌన్, మే8 ప్రభాతవార్త:** హైదరాబాద్ సరుర్‌నగర్‌లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు చేపట్టిన యువ సంఘర్షన సభకు ఏఐసీసీ నాయకురాలు ప్రీయాంక గాంధీ వస్తూన్న తరుణంలో జనగామ నియోజకవర్గం నుంచి పోన్నాల లక్ష్మయ్య, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నాయకత్వంలో సోమవారం జనగామ కాంగ్రెస్ నేతలు సరుర్‌నగర్‌కు తరలివెళ్ళారు. ఈమేరకు జిల్లా కేంద్రంలో ప్రధానకూడలీలో హైదరాబాద్‌కు తరలివెళ్ళుతున్న నాయకుల వాహానాలకు జెండా ఊపి ర్యాలిగా వెలాదిమంది తరలివెళ్ళారు. ఈకార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర ఆర్గనైజర్ సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, మోటే శ్రీనివాస్ రెడ్డి, మోటే శ్రీనివాస్‌తో పాటు తదితరులు ఉన్నారు.

# కంటివెలుగు నిరుపేదలకు వరం

**దుగ్గొండి, మే 8, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటివెలుగు నిరుపేదలకు వరంలాంటిదని ఎంపిటిసి పిండికుమారస్వామి అన్నారు. మండలంలోని మదిర మందపల్లి గ్రామంలో సోమవారం కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందత్వాన్ని నివారించేందుకు కంటి వెలుగు శిబిరాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. కంటిలో నలకలు రాకుండా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. అనంతరం కంటి పరీక్షలు చేసి కళ్లజోళ్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పృద్విరాజ్, ఆప్తాలమిక్ ప్రసన్నజ్యోతి, పంచాయతీ కార్యదర్శి సునిత, ఏఎన్ఎం రోజ, వార్డుమెంబర్ రఘుపతిరెడ్డి, నారాయణరెడ్డి, కాలె రవి, ఐలయ్య, ప్రభాకర్‌రెడ్డి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్‌యాదవ్ జన్మదిన వేడుకలు

**నెక్కొండ, మే 8, ప్రభాతవార్త**

నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మురమేష్‌యాదవ్ జన్మదినం సందర్భంగా నెక్కొండ ఆర్‌అండర్‌బి గెస్ట్‌హౌస్‌లో వరంగల్ జిల్లా జడ్పి ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెక్కొండ ఎంపిపి జాటోతు రమేష్‌నాయక్, చెన్నారావుపేట మాజీ ఎంపిపి జక్క అశోక్, మండల పార్టీ అద్యక్షులు సంగని సూరయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, ఫ్యాక్స్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి సారంగపాణి, నాయకులు కారింగుల సురేష్‌గౌడ్, టౌన్ పార్టీ అధ్యక్షులు కొణిజెటి బిక్షపతి,



ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, బక్కి కుమారస్వామి, మాతంగి రాజు, రేగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

- నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు
- యాదవ సంఘం భవన నిర్మాణం గంగపుత్ర ఆలయ విస్తరణానికి భూమిపూజ



గంభీరావుపేట, ప్రభాతవార్త : సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ కృషిచేసు_్తన్నట్లు నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు అన్నారు. సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఐదు లక్షలతో నిర్మించ తలపెట్టిన యాదవ సంఘం భవనం 6.5 లక్షలతో గంగపుత్ర సంఘం ఆలయ విస్తరణ పెంచడానికి 1 లక్ష 50 వేలతో బోరు మోటార్ ఏర్పాటుకు రెండు లక్షల జిల్లా కోఆప్షన్ సభ్యుని నిధులతో మురికి నీరు చెరువులో కలవకుండా డ్రైనేజ్ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోవిడ్ సమయంలో పలు గ్రామాలలో అసంపూర్తిగా మిగిలిన పనులను పూర్తిచేయనున్నట్లు తెలిపారు. మరో వారం రోజులలోపు మండలంలో మిగిలిన అన్ని సంఘాల భవన నిర్మాణాలకు భూమిపూజ చేయను న్నట్లు వివరించారు. అభివృద్దిలో గంభీరావుపేట మేజర్ గ్రామ పంచాయతీ దేశంలోనే గుర్తింపు పొందడం రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి అద్దం పట్టడానికి ఇదే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు, ఎంపీపీ వంగ కరుణ, సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు, వైస్ ఎంపీపీ లత, జిల్లా కోఆప్షన్ సభ్యులు హైమద్, ఎంపీటీసీ నాగారపు భాగ్య, ఉపసర్పంచ్ నాగరాజుగౌడ్, నాయకులు పాపగారి వెంకటస్వామిగౌడ్, సురేందర్‌రెడ్డి, దయాకర్‌రావు, కొమిరిశెట్టి లక్ష్మణ్, కమ్మరి రాజారాం, లింగం యాదవ్, చెవుల మల్లేశం, వహీద్, పిట్ల శ్రీమతిరెడ్డి, మల్ల రాజనర్సులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా పొన్నం జన్మదిన వేడుకలు



తంగళపల్లి, ప్రభాతవార్త : హైదరాబాదులోని సరూర్ నగర్‌లో జరిగే ప్రియాంక గాంధీ నిరుద్యోగ సంఘర్షణ బహిరంగ సభకు తంగళపల్లి మండల కాంగ్రెస్ నాయకులు తరలివెళ్తూ మార్గమధ్య లో పొన్నం ప్రభాకర్‌గౌడ్ జన్మది నాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, జిల్లా ప్రదాన కార్యదర్శి లింగాల భూపతి, కాంగ్రెస్‌జిల్లా యువజన ప్రధాన క్యాదర్శి మునిగల రాజు, గుగ్గిల్ల శ్రీకాంత్, చోటు, బాలు, పర్శరాములు, వాసు, లక్ష్మిరాజం తదితరులు పాల్గొన్నారు.

### యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో మాజీ ఎంపీ పొన్నం జన్మదిన వేడుకలు...

తంగళపల్లి మండలంలోని పద్మనగర్ గ్రామంలో ఉన్న శ్రీనివాస చారిటబుల్ ట్రస్టు వృదాశ్రమంలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ పుట్టినరోజు వేడుకలను సిరిసిల్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. అనంతరం వృద్దులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పొన్నం రాజకీయంగా మరింత ఎదిగి ప్రజలకు సేవలు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం మధుకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడమల భూపాల్‌రెడ్డి, ఎగుర్ల ప్రశాంత్, కొంపెల్లి శ్యామ్, ఎండీ సలీమ్, అనుష్, రాహుల్, ననిష్, రమణారెడ్డి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



చందుర్తి, ప్రభాతవార్త : కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ భూమయ్య అన్నారు. సోమవారం రుద్రంగి మండలం మానాల, బడితండా గ్రామాల్లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మానాల పీఏసీఎస్ చైర్మన్ ఏలేటి చిన్నారెడ్డి, టిఆర ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతితో కలిసి భూమయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని, రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం కోసమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని వసతులు ఏర్పాటు చేసు_్తన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అల్లూరి మానస, గుగులోతు మోహన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోతు శ్యాంసుందర్, మానాల పీఏసీఎస్ వైస్ చైర్మన్ అంబర్సింగ్, వీడీసీ చైర్మన్ జక్కు జలంధర్, పీఏసీఎస్ డైరెక్టర్లు కోడూరి రమేష్, రఘు, లింగారెడ్డి, సీఈవో బాధనవేణి రాజారాం, నాయకులు తిక్క భూమయ్య, జక్కు వంశీ, రవి, శంకర్, సహకార సంఘాల సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తిలో మాజీ ఎంపీ పొన్నం జన్మదిన వేడుకలు



చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండల కేంద్రంలో సోమవారం కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కృషిచేసిన పొన్నం ప్రభాకర నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంంటి రామస్వామి, ఎంపిటిసిలు మ్యాకల గణేష్, పులి రేణుక సత్యం, డిసిసి ప్రధాన కార్యదర్శి గొట్టె ప్రభాకర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొజ్జ మల్లేశం, కిసాన్ సెల్ అధ్యక్షులు బాణాల రవీందర్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి ఇందూరి మధు, భీమరాజు కనకరాజు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, నాయయకులు గంట మల్లేశం, ఏసుదాసు, వెంకటేశం, అంజయ్య, కాసారపు శ్రీనివాస్‌రెడ్డి, మ్యాకల పర్శరాం, దూది శ్రీనివాస్, పెంట శ్రీకాంత్, శేఖర్, హన్మంతరెడ్డి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

## నిరుద్యోగ డిక్లరేషన్‌సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు



చందుర్తి, ప్రభాతవార్త : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో సోమవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత ప్రియాంక గాంధీ నేతృత్వంలో జరిగిన నిరుద్యోగ డిక్లరేషన్ సభకు చందుర్తి మండలం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలివెళ్లారు. చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో నాయకులు తరలివెళ్లారు. ప్రియాంక గాంధీ నేతృత్వంలో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పార్టీ మండల అధ్యక్షులు రామస్వామి అన్నారు. హైదరాబాదు తరలివెళ్లిన వారిలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, నాయకులు పులి సత్యం, ఇందూరి మధు, మ్యాకల గణేష్, బాణాల రవీందర్‌రెడ్డి, దాసు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించండి...

- కలెక్టరేట్‌కు తరలిన సర్పంచ్‌లు
- ఆత్మహత్యలే శరణ్యం అంటున్న సర్పంచులు

చందుర్తి, ప్రభాతవార్త : గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని చందుర్తి మండల సర్పంచులు సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌కు తరలివెళ్లారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కమలాకర్‌రావు ఆధ్వర్యంలో మర్రిగడ్డ సర్పంచి నేతికుంట జలపతి, ఎన్గల్ సర్పంచి లింగంపల్లి సత్తయ్య, జోగాపూర్ సర్పంచ్ మ్యాకల పర్శరాములు, మూడపల్లి సర్పంచ్ చిలుక అంజిబాబు, చందుర్తి సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్, ఆసిరెడ్డిపల్లి సర్పంచ్ అంచె సుమ శ్రీహరిరెడ్డి, రుద్రంగి గ్రామ సర్పంచి తర్రె ప్రభలత-మనోహర్తఓ పాటు మిగతా గ్రామాల సర్పంచులు పెండింగ్ నిధుల విడుదల కోసం కలెక్టరేట్ ముందు ఆందోళన నిర్వహించారు. ఒక్కొక 2 గ్రామపంచాయతీకి 20 నుండి 30 లక్షల వరకు బిల్లులు రావాల్సిన ఉందని, అప్పులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని లేకపోతే ఆత్మహత్యలే శరణ్యమన్నారు. వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందించేందుకు సిద్ధం కాగా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో జిల్లా పంచాయతీ అధికారి రవీందర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. పెండింగ్ బిల్లుల కోసం సర్పంచులు ఇటీవల జరిగిన మండల పరిషత్ సమావేశంలో సైతం నిరసన వ్యక్తం చేశారరు.

## ప్రియురాలి ఇంటిముందు ప్రియుడు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య



వేములవాడ, ప్రభాతవార్త : ప్రియురాలు ఇంటిముందు ప్రియుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన బోయినపల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. మృతుడు తన గూడ్స్ వాహనంపై అర్ధరాత్రి యువతి ఇంటికి చేరుకొని పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకోగా పూర్తిగా కాలిపోయి అక్కడికక్కడే మృతిచెందాడు. యువతి కుటుంబ సభ్యులు 100 డయల్ కి ఫోన్ చేయడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునే లోపే మృతిచెందాడు. మృతుడు నిజాంబాద్ జిల్లాకు చెందిన అందె రవితేజగా గుర్తించారు. ఆత్మహత్యకు ప్రేమ వ్యవహారమే కారణమని గ్రామస్తులు పేర్కొన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేసు_్తన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# పల్లె సీమల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి

**-ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**
**-జూకల్ గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కృషి..!**
**-రూ.30లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభం**
**-జిపి, ముదిరాజ్ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన**



*చిట్యాల, మే 8, ప్రభాతవార్త*

గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపన కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి స్పష్టం చేశారు. ఈమేరకు మండలంలోని జూకల్ గ్రామంలో రూ.60లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లకు నిర్మాణాలను ప్రారంభించారు. అలాగే గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే లాంఛనంగా శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని తెలిపారు. రైతుల నుండి మొదలుకొని కులమతాల, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించి ప్రజాదరణను పొందుతుందని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్ధి కోసం అనేక పథకాలను రూపొందించి అమలుపరిచిన ఘనత సిఎం కేసిఆర్‌కు దక్కుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలను ఆదర్శంగా తీసుకొని ఇతర రాష్ట్రాలలో అమలుపరిచే ప్రయత్నం చేస్తున్నాయని పేర్కొన్నారు. పట్టణాలకు ధీటుగా గ్రామాలను అభివృద్ధి పథంలో నింపిన ఘనత రాష్ట్రానికి దక్కుతుందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు విద్య, వైద్య రంగాలను పటిష్టం చేసి కార్పొరేట్ స్థాయిలో విద్య వైద్య రంగాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చిందని వివరించారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పనతో పాటు, అదరవు గదుల నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. జూకల్ గ్రామం అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నట్లు కితాబిచ్చారు. గ్రామస్థుల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్, పిఎసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, ఎంపిడిఓ రామయ్య, పిఆర్ ఏఈ రవి కుమార్, ఏపిఓ అలీమ్, ఎంపిటీసీ జంబుల తిరుపతి, సర్పంచ్‌లు పుట్టపాక మహేందర్, పువ్వాటి రాణి-వెంకటేశ్వర్లు, చింతల శ్వేత-సుమన్, పాపిరెడ్డి, హాజబేగం-శంషుద్దీన్, డైరెక్టర్లు మహేందర్, పోరెడ్డి సుదర్శన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్ రావు, ఏరుకొండ రాజేందర్, పిట్ట సురేష్ బాబు, గుండా రవీందర్, సదానందం, ముదిరాజ్ సంఘ సభ్యులు, గ్రామస్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వినతులు స్వీకరణ

*భూపాలపల్లి, మే08, ప్రభాతవార్త*



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం ఇల్లందు క్లబ్ హౌజ్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 17 ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను సైతం పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించుటకు చర్యలు చేపట్టాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఆశాలత పాల్గొన్నారు.



## ప్రజాదివస్‌లో వినతుల స్వీకరణ

*భూపాలపల్లి, మే08, ప్రభాతవార్త*

పోలీస్‌స్టేషన్‌కు సమస్యలతో వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివస్ కార్యక్రమంకు వచ్చిన 20 పిర్యాదులను స్వీకరించిన ఎస్పీ సురేందర్‌రెడ్డి వారికి సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని సంబందిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, అలాగే పోలీసులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, సంఘ విద్రోహక చర్యలకు పాల్పడే వారి సమాచారం పోలీసులకు తెలియ పరచాలని ఎస్పీ కోరారు.

## కారు ద్విచక్ర వాహనం ఢీ

**-ఇద్దరికి తీవ్ర గాయాలు**

*చిట్యాల, మే 8, ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఎదురెదురుగా వస్తున్న కారు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఇల్లంతకుంట మండలం భోగంపాడు గ్రామానికి చెందిన కారు డ్రైవర్ విష్ణు జడలపేటకు వెళ్తున్నాడు. కమలాపురం మండలం గుడూరుకు చెందిన పింగిలి లావణ్య రాంరెడ్డి దంపతులు జడలపేట నుండి చిట్యాలకె వస్తున్న క్రమంలో పోలీస్ స్టేషన్ సమీపంలోని మెయిన్ రోడ్డు వద్ద ఎదురెదురుగా రెండు వాహనాలు ఢీ కొన్నాయని తెలిపారు. ఈరోడ్డు ప్రమాదంలో లావణ్యకు స్వల్ప గాయాలు కాగా రాంరెడ్డి కాలు విరిగి తీవ్ర గాయాలైనట్లు చెప్పారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ కృష్ణ ప్రసాద్ సంఘటన స్థలానికి వెళ్లి క్షతగాత్రులను స్థానిక సివిల్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారకుడైన కార్ డ్రైవర్ విష్ణును పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-పిఏసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి**

*గణపురం, మే 8, ప్రభాతవార్త*

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని గణపురం పిఏసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండలంలోని నగరంపల్లి, అప్పయ్యపల్లి గ్రామాల్లో సర్పంచ్‌లు ఆలూరి కుమార స్వామి, ఐలోని శశిరేఖతో కలిసి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ..రైతులు ఎవరూ అధైర్యపడొద్దని, రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని, చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కొనుగోలు నిర్వాహణలో ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు ఉన్న వెంటనే మాదృష్టికి తీసుకురావాలని, రైతులకు సేవ చేయడానికి నిరంతం 24గంటలు అందుబాటులో ఉంటామని ఛైర్మన్ తెలిపారు. ఎంపిటీసీ మంద అశోక్ రెడ్డి, డైరెక్టర్లు ఆవుల రాజమ్మ-రాజయ్య, కన్నెబోయిన కుమార్ యాదవ్, రామంచ చంద్రయ్యలు, సీఈఓ జీడి విజయ్, మండల అధికార ప్రతినిధి మోతె కర్ణాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ పల్లెబోయిన సదయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు ఇడబోయిన సంతోష్, ఎలబోయిన భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణపురంలో ఘనంగా హనుమాన్ స్వాముల నగర సంకీర్తన

*గణపురం, మే 8, ప్రభాతవార్త*



గణపురం మండల కేంద్రంలో సోమవారం హనుమాన్ స్వాములు గ్రామంలోని వీధి వీధిన నగర సంకీర్తన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా కొనసాగించారు. స్వాములు అందరూ శ్రీ దక్షిణ ముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం సుమారు వంద మందికి పైగా స్వాములు ఆంజనేయ స్వామి దేవాలయం నుండి సాయిబాబా దేవాలయం, నాగవీధి నాగన్న రెడ్డి గుడి, పోచమ్మ తల్లి, గ్రామ దేవతలు భూలక్ష్మీ, శ్రీ పట్టాభిరామాలయ దేవాలయం, అదేవిధంగా శ్రీ గణపేశ్వరాలయం ఆలయం కోటగుళ్లు, గణపతి దేవాలయాల వద్ద హనుమాన్ స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండి పాడిపంట సమృద్ధిగా పండాలని గ్రామంలోని దేవుళ్లందరికీ హనుమాన్ స్వాములు పూజలు నిర్వహించి ఆటపాటల మధ్య హిందూ సాంప్రదాయాలను కనువిందులూగా చేసి గ్రామంలో అంగరంగ వైభవంగా నగర సంకీర్తనలు కొనసాగించారు.

## అనుచిత వాక్యాలు చేసిన వ్యక్తి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలి

**-ఎంఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జీ గాజుల బిక్షపతి**

*టేకుమట్ల, మే 08, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్, మాజీ ఎంపిపి బందెల స్నేహలత నరేష్ పై చేసిన ఆరోపణలు అవాస్తవం అని, అనుచిత వ్యాఖ్యానాలు చేసిన వ్యక్తి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గాజుల బిక్షపతి సోమవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి సమస్య పరిష్కరించడం కోసం తహశీల్దార్ కలెక్టర్ ఉన్నారని కానీ వ్యక్తి గత విమర్శలు అసభ్యపదజాలంతో దూషించడం అనేది మంచి పద్ధతి కాదని, వాళ్ళు దళితులు అనే ఒకే ఒక కారణంతో వాళ్ళని అవహేళ చేస్తూ మాట్లాడుతున్నారని దళిత మహిళ అని కూడా చూడకుండా వ్యక్తి గత విమర్శలు అసభ్యకరంగా వాట్సాప్ స్టేటస్లు పెట్టడం సరైనది కాదని ఆయన ఆవేదర వ్యక్తం చేశారు. ఇలాంటి వాఖ్యలు చేసిన సతీష్ పై పోలీస్ అధికారులు వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని, లేనట్లయితే తేదీ 09-05-2023 మంగళవారం రోజున అంబేద్కర్ సెంటర్ ముందు ధర్నా రాస్తారోకో చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా నాయకులు రామ్ రాంచందర్ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకులు ఒనపాకల కుమార్, మాల మహానాడు మండల అధ్యక్షులు కొండ్ర ఓదెలు బట్టల మొగిలి మాట్ల వెంకటేష్, బందెల శ్రీను, బందెల శ్రావణ్ భూపెల్లి రవిందర్ మేకల రవి తదితరులు పాల్గొన్నారు.

## టిఏజిఎస్ రాష్ట్రకమిటి సభ్యుడిగా చింతబాబు

గార్ల, మే8 ప్రభాతవార్త:



తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్రకమిటి సభ్యుడిగా మండలపరిధి నగరం గ్రామానికి చెందిన చింతబాబు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సోయవారం సంఘం ఒకప్రకటనలో తెలిపారు. ఈనెల5, 6తేదీలలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంలో జరిగిన టిఏజిఎస్ రాష్ట్రమహసభలో బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని పెర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్రకమిటి సభ్యునిగా ఎన్నిక చేసిన రాష్ట్రకమిటికి బాబు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పోడుసాగుదారులకు హక్కుపత్రాలను ఇవ్వాలని, గిరిజనచట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అడవులను, గనులను, అడవిసంపదను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రయత్నాలు బిజెపి ప్రభుత్వం మానుకోవాలనిహితవు పలికారు.

## బతుకమ్మ ఆటపాటలతో విఓఏల నిరసన



గార్ల, మే8 ప్రభాతవార్త:

తెలంగాణ ఐకెపి విఓఏ ఉద్యోగుల సంఘం సిఐటియు ఆద్వర్యంలో 22వరోజుకు చేరుకున్న నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం 46మంది విఓఏలు బతుకమ్మ ఆట, పాటలతో స్థానిక నెహ్రు సెంటర్‌లో విన్నూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈసందర్బంగా కనీసవేతనం 26వేలుకుపెంచి ఉద్యోగభద్రత కల్పించాలని, సెర్ప్‌నుండి గుర్తింపుకార్డులు ఇవ్వాలని, 10లక్షలు భీమాసౌకర్యం, అర్హత ఉన్న విఓఏలను సిసిలుగా నియమించాలని నినాదాలు చేస్తు ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, విఓఏల సంఘం మండల కార్యదర్శి మోడెంవినోద, కోశాధికారి అనిత, విఓఏలు తాళ్ళూరి కల్పన, మనోహర్, శారధ, స్వాతి, వీరలక్ష్మీ, జి.లక్ష్మీ, జ్యోతి, సునిత, స్వర్ణ, శ్రీజ, వెంకటలక్ష్మీ, వెంకటేష్, సురేష్, అరుణ, విజయ, విజయ్‌కుమార్, సైదులు, తదితరులున్నారు.

## తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలి

గార్ల, మే8 ప్రభాతవార్త:

చేతికందిన వరిధాన్యంను మార్కెట్‌కు తెచ్చి రోజులు గడుస్తున్నా సంబదిత అధికారులు కొనుగోలు చేయడంలేదని తక్షణమే ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అఖిల బారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ఉపాద్యక్షులు జడ సత్యనారాయణ డిమాండ్ చేశారు. ధాన్యం



కొనుగోలు చేపట్టాలని సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు అకాల ఈదురుగాలులు, వడగండ్లవానలతో రైతులు తీవ్రంగా పంటనష్టపోయారన్నారు. నష్టపోయిన రైతుకు ఎకరాకు 10వేలు నష్టంపరిహారం చెల్లిస్తామని ప్రకటించి నెలరోజులు దాటినా కార్యరూపందాల్చడం లేదని విమర్శించారు. వ్యవసాయ మార్కెట్‌లోకి రైతులు ధాన్యం తెచ్చి రోజులు గడుస్తున్నా కొనుగోలు చేయడం లేదని అధికారులు నిర్లక్ష్యం వీడాలన్నారు. ఆరుగాలం కష్టపడి పంటపండించడం ఒకెత్తు అయితే మార్కెట్‌లో ధాన్యం అమ్మడం మరోఎత్తు అని, రోజుల తరబడి మార్కెట్‌లో రాత్రిపగలు దాన్యం కాపలాకాయడం ఎన్నో అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే ధాన్యం కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యమ్రంలో మద్దివంచ సర్పంచ్ కుషిని బాబురావు, ఏఐకెఎంఎస్ మండల సహాయకార్యదర్శి గౌనిమల్లేష్, ఉపాద్యక్షులు గోసుచిన్న, బజార్, నాయకులు మైబెల్లి, గుడుచుట్టు శంకర్, బాబు, సింగ్, శ్రీరాములు, ధనియాకులరవి, తదితరులున్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ఆరోపణలు ఖండించిన సిపియం

కురవి, మే8, ప్రభాతవార్త

మేడే వారోత్సవాల్లో భాగంగా సిపియం ఆధ్వర్యంలో జరిగిన భారీ ర్యాలీ, సభకు హాజరైన ప్రజలను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు సిపియం పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తూ రాజకీయపబ్బం గడుపుకుంటున్నారని నాళం వెంకన్న, ఎస్‌కె మల్సూర్, మనోహర్, కృష్ణలు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ.. సిపియం పార్టీ ఆధ్వర్యంలో రాజోలు గ్రామానికి చెందిన నిరుపేదలు మానుకోటలో గుడిసెలు వేసుకున్నారని, గ్రామంలో మేడే కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటే ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు తమ పట్టు ఎక్కడ కోల్పోతామో అని ఉలిక్కపడి సిపియం పార్టీ నాయకులపై బురుదచల్లే కార్యక్రమాలు మానుకోవాలని హెచ్చరించారు. ఇంటి స్థలాలకు డబ్బులు వసూలు చేసే సంస్కృతి బిఆర్ఎస్ నాయకులకు ఉందని రాబోయే కాలంలో వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.

## పేద విద్యార్ధులకు నోట్‌బుక్స్ పంపిణీ



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మే8, ప్రభాతవార్త

గ్లోబల్‌పీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య బాలునాయక్ హరిదాస్‌తండా గ్రామంలోని బాలుతండాలో సోమవారం పేద విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పలుకలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చాలామంది పేద విద్యార్థులు పేదరికంలో ఉండి ఉన్నత చదువులు చదువలేకపోతున్నారని వారి శ్రేయస్సుకై గ్లోబల్‌పీస్ ఫౌండేషన్ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఆయన వెంట భూక్య రాంబాబునాయక్, సురేష్, అజయ్‌నాయక్, అరవింద్, సౌమ్య, భార్గవి, భరత్ పాల్గొన్నారు.

## కంటివెలుగు దేశానికే ఆదర్శం

మరిపెడ, మే8, ప్రభాతవార్త



కంటివెలుగు కార్యక్రమం యావతన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. సోమ వారం లచ్చతండా గ్రామంలో కంటివెలుగు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. 18సంవత్సరాలు నిండిన వారందరు కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి వైద్యపరీక్షలు నిర్వహించి కళ్లాద్దాలు, అవసరమైన వారికి ఆపరేషన్‌లు ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, మాజి ఎంపిపి గుగులోతు వెంకన్న, సర్పంచ్‌లు, వార్డుమెంబర్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

### ధరల పెరుగుదలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలి




మరిపెడ, మే8, ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధిహామి చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలను కేంద్ర బిజెపి ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బానాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గాలివారిగూడెంలో జరుగుతున్న ఉపాధిహామి పనులను పరిశీలించి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో ఉపాధిహామి పథకానికి గత బడ్జెట్ కంటే 30వేల కోట్లు తగ్గించి కూలీల నోట్లో మట్టికొట్టారని మండిపడ్డారు. పనిచేసిన కూలీలకు వారం వారం కూలీ డబ్బులు చెల్లించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా రోజుకూలీ రూ.600 ఇవ్వాలని, పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూలీలు సోమయ్య, మహేష్, చంద్రయ్య, వెంకటమ్మ, రాణి, స్వరూప, పుల్లయ్య, నాగమణి, వీరమ్మ పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ముదిరాజ్ మహాసభ నూతన కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ రూరల్, మే8, ప్రభాతవార్త



ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా కమిటీ సభ్యులు పిడుగు వెంకన్న అన్నారు. సోమవారం మండలంలోని అమనగల్ గ్రామంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ముదిరాజ్ మహాసభ గ్రామ నూతన కమిటీని ఎన్నుకోగా గౌరవ అధ్యక్షులుగా పిడుగు శ్రీనివాస్, మేకల నర్సయ్య, అధ్యక్షులుగా మేకల సంపత్, ప్రధాన కార్యదర్శిగా బైరబోయిన మల్లయ్య, ఉపాధ్యక్షులుగా పిడుగు సురేష్, చెన్నబోయిన శంకర్, కార్యదర్శులు పిడుగు ముని, వీరస్వామి, కోశాధికారిగా పిడుగు సుధాకర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పులిగుజ్జు వెంకన్న, పిట్టల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి



మహబూబాబాద్, మే8, ప్రభాతవార్త

వైద్యఆరోగ్యశాఖలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్‌లు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించి గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టరేట్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వైద్యఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కొంతమంది సిబ్బందిని రెగ్యులర్ చేసి అనేక సంవత్సరాలుగా గ్రామస్థాయిలో పేదలకు వైద్యాన్ని అందిస్తున్న ఏఎన్ఎంల పట్ల నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. గత రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్న ఏఎన్ఎంలను ప్రభుత్వం విస్మరించడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఏఎన్ఎంల సమస్యను పరిష్కరించి వారిని రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, సుమ, బాగ్య, వనిత, మరియా, సునిత తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మరిపెడ, మే8, ప్రభాతవార్త



మున్సిపాలిటీ కేంద్రంలోని పోస్టాపిస్‌లో ఆధార్‌సెంటర్ ఏర్పాటు చేశామని దానిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సబ్‌పోస్ట్‌మాస్టర్ జాటోత్ యాకుబ్ తెలిపారు. సోమవారం పోస్టాఫిస్‌లో ఏర్పాటు చేసిన ఆధార్‌సెం టర్‌ను పరిశీలించి మాట్లాడారు. కొత్త ఆధార్‌కార్డు కోసం ఎన్‌రోల్ చేయడానికి, ఇప్పటికే ఉన్న ఆధార్ డేటాను అప్‌డేట్ చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈమెయిల్ ఐడి, మోబైల్‌నంబర్, చిరునామ, పుట్టినతేది, ఇంటిపేరు మార్పు, పోటో, బయోమెట్రిక్‌ల నవీకరణ వంటి సేవలను కూడా అందిస్తాయన్నారు. పూర్తి వివరాలకు 7780737122 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోస్టలన అసిస్టెంట్ సుధాకర్, ఆధార్ ఆపరేటర్ వినోద్‌కుమార్, వెంకన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరసనసభకు బయలుదేరిన కాంగ్రేస్ నాయకులు

గార్ల, మే8 ప్రభాతవార్త:

సోమవారం హైదరాబాద్‌లో జరుగనున్న నిరుద్యోగ నిరసన సభకు మండల కాంగ్రేస్‌పార్టి వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్ ఆద్వర్యంలో స్థానిక మండల పార్టి కార్యాలయం నుండి వాహనంలో బయలుదేరారు. ఈకార్యక్రమంలో నాయకులు బపన్‌పల్లి సుందర్, దీకొండరాము, మాళోత్ రామారావు, గుగులోత్ హరి, బాణోత్ బిక్కునాయక్, గంధసిరి నానిగౌడ్, మాళోత్ భావ్‌సింగ్, నిరుద్యోగ యువత, తదితరులున్నారు.

# కేసిఆర్ అశీస్సులతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెల్లికుదురు, మే 8, ప్రభాతవార్త



మండలంలోని నర్సింహులగూడెం గ్రామశివారు కొరగుట్టపై వెలిసిన లక్ష్మి నర్సింహాస్వామి ఆలయాన్ని ముఖ్య మంత్రి కేసిఆర్ అశీస్సులతో అబివృద్ది చేయడానికి కృషిచేస్తామని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం కొరగుట్ట వద్ద లక్ష్మి నర్సింహాస్వామి జాతర జరుగుతున్న నేపద్యంలో ఎమ్మెల్యే కొరగుట్టుకు వస్తుండగా గ్రామస్తులు డిజె చప్పుల్లతో,బైక్ ర్యాలీతో ఘనస్వాగతం ఫలికారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే స్వామివారికి పట్టువస్త్రాలు అందచేసి,ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆలయ ఆర్చకులచే స్వామి వారి అశీస్సులతో అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మహాబాద్ మున్సిఫల్ చైర్మెన్ పాల్వాయి రాంమోహాన్‌రెడ్డి,జడ్పిటీసి మేఖ పోతుల శ్రీనివాస్‌రెడ్డి,ఎంపిపి ఎర్రబెల్లి మాదవి నవీన్‌రావు, పార్టీ మండల అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి,సర్పంచ్ ఉప్పలయ్య, ఎంపిటీసి వేశాల క్రిష్ణయ్య,తండ నర్సయ్య, రామకృష్ణ,బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# యువ సంఘర్షణ సభకు తరలిన యువకులు

నెల్లికుదురు, మే 8, ప్రభాతవార్త

హైద్రాబాద్ సరూర్‌నగర్ స్టేడియం సోమవారం రాష్ట్ర పిసిసి ఆధ్వర్యంలో నిర్వహించిన యువ సంఘర్షణ సభకు మండలంలోని వివిద గ్రామాల నుండి అనేక మంది యువకులు తరలివెళ్ళినట్లు నెల్లికుదురు పిఏసిఎస్ డైరెక్టర్, కాంగ్రేస్‌పార్టీ యువనాయకులు గుగులోతు బాలాజీ నాయక్ తెలిపారు. ఈ సందర్బంగా నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళినాయక్‌తో కలిసి ఫోన్‌లో మాట్లాడుతూ.....తెలంగాణ ప్రభుత్వం మోసాలతో పాలన కొనసాగిస్తుందన్నారు.ఈ క్రమంలో నిరుద్యోగులను పేపర్ లీకేజీలతో మోసాలతో పాల్పడి, నిరుద్యోగుల జీవితాల్లో చీకటి నింపుతున్న ఈ ప్రభుత్వంను చీకటిలోకి పంపించిడానికి యువత ఉప్పెనలా సైనికుల్లా సరూర్‌నగర్ యువ సంఘర్షన సభకు యువత తరలివచ్చారన్నారు. ప్రియాంక గాంధీ ముఖ్య అతిధిగాగా విచ్చేయగా, పిసిసి నేతృత్వంలో రేవంత్‌రెడ్డి ప్రకటించిన యువతకు ప్రకటించిన మానిపెస్టో అద్భుతంగా ఉందన్నారు. రాబవో రోజుల్లో కాంగ్రేస్‌ను అధికారంలోకి తీసుకరావడానికి యువత నడుం బిగుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు బాస్కర్,శ్రీనివాస్, సాయి,జగన్, సిద్దార్థ,రమేష్, సుధాకర్, కిరణ్,రాజుతోపాటు పలువురు పాల్గొన్నారు.




## కవుల ఆశయాలను స్మరించుకోవాలి

తొర్రూరు రూరల్, మే 8, ప్రభాతవార్త



కవుల ఆశయాలను, వారి రచనలు నేటి కవులకు స్పూర్తిదాయకమని వాటిని స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని శ్రీశ్రీ కళావేధిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ అన్నారు. సోమవారం విజయవాడలోని ప్లీనరీ సమావేశంలో జిల్లా నూతన కమిటీకి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో సంఘాలు పుట్టగొడుగుల్లా పుట్టుకోస్తున్నాయని, కవుల నుండి రుసుములు వసూలు చేసి వారి పైసలతోటే సన్మానాలు చేసి ఆకర్షణ ఉచ్చులో త్రోసివేయడం మనసును కలిచివేసిందన్నారు. మా సంస్థ ఎవరితో పోటీ కాదని మాకు మేమే పోటీ అని ఎలాంటి రుసుములు తీసుకోకుండా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి సూదుర ప్రాంతాల నుండి వచ్చిన కవులలోని సృజనాత్మక శక్తిని పెంపొందించిన ఘనత శ్రీశ్రీ కళావేధికకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో రమావతి, భాగ్యలక్ష్మి, లలిత, ఈశ్వరిభూషణం, హరిసర్వోత్తమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు అన్నదానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మండలం లోని వికాసం దివ్యాం గుల పునరావాస కేంద్రంలో ఆచార్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కొమి రిశెట్టి లావణ్య రమేష్ దంతపుల వివాహ దినోత్సవ సందర్భంగా వికాసం కేం ద్రంలో స్వీట్స్ పంపిణీ చేశారు. మాంసాహారంతో భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సుల్తానాబాద్ ఎంపీపీ బాలాజీ రావు, ఎంపిడిఓ శశికళ, ఎంఈవో సురేందర్, ఎంపీవో ఫయాజ్ అలీ, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రేమ్ చందర్ రావు, ఎపిఎం శ్రీనివాస్, ఆచార్య ఫౌండేషన్ రాజేష్, శోభ, మహేష్, ప్రపూర్ణ, శశాంక్, శ్రీనివాస్ తదితరులున్నారు.

## హనుమాన్ శోభాయాత్ర గోడపత్రిక ఆవిష్కరణ

తొర్రూరు రూరల్, మే 8, ప్రభాతవార్త



ఈ నెల 14న తొర్రూరు డివిజన్‌లో జరిగే హనుమాన్ శోభాయాత్ర గోడపత్రికను సోమవారం ఆర్డివో ఎల్.రమేష్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించేవి ఉత్సవాలే అన్నారు. ప్రతి ఒక్కరు భక్తిభావంతో శోభాయాత్రలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కొలుపుల శంకర్, ప్రదీప్‌రెడ్డి, పృద్విరాజ్ రాంబాబు, పులేందర్, ప్రసాద్, చంద్రశేఖర్, విజయభాస్కర్, కేవ్‌సింగ్, సోమయ్య, రవిబాబు, రామారావు, భజరంగ్‌ధళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ సిబ్బంది

మంథని - ప్రభాతవార్త



మంథని ఆర్టీసీ సిబ్బంది మరోసారి తమ నిజాయితీని చాటుకున్నారు. సోమవారం భూపాలపల్లి నుండి గోదావరిఖని వస్తున్న మంథని డిపోకు చెందిన టిఎస్ 22 టివి 1552 నంబరు గల బస్సులో చిల్లపల్లి నుండి గోదావరిఖనికి ప్రయాణిస్తున్న పోట్లపోచయ్య అనే ప్రయాణికుడు తను కూర్చున్న సీట్లలో రూ.5వేల నగదుతో పాటు ఎటిఎం,ఆధార్‌కార్డు, పాన్‌కార్డుతో పాటు విలువైన పత్రాలు మరిచిపోయాడు. కాగా వీటిని కండక్టర్ చంద్రమౌళి డ్రైవర్ సతీష్ గుర్తించి వెంటనే స్పందించిన వారు ఆధార్‌కార్డు ఆదారంతో వస్తువులు పోగోట్టుకున్న ప్రయాణికునికి సమాచారం అందించి వస్తువులను, నగదును వారికి అందించారు. కాగా డ్రైవర్ సతీష్‌ను, కండక్టర్ చంద్రమౌళిని మంథని డిఎం శ్రీనివాస్ అభినందించారు.

# తొర్రూరు వార్త

## కల్తి వితనాలు విక్రయిస్తే చర్యలు

నర్సింహులపేట, మే 8, ప్రభాతవార్త



రైతులకు నఖిలి విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి షేక్ జావేద్ అన్నారు. సోమవారం రైతు వేధిక భవనంలో బాద్యతలు స్వీకరించిన అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాటాడుతూ...రైతుల సంక్షే మాన్ని దృష్టిలో పెట్టుకుని మండలంలోని రైతు వేధిక కార్యాలయాల్లో ఏఈఓలు రైతులకు అందుబాటులో ఉంటారని,రైతులకు కావల్సిన సమాచారం ఇవ్వడం జరుగుతుందన్నారు. వానాకాలంనకు సంబందించి రైతులకు ఏలాంటి కొరత లేకుండా రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## నర్సరీని పరిశీలించిన ఎంపిడివో

దంతాలపల్లి, మే 8, ప్రభాతవార్త



మండంలోని దాట్ల గ్రామంలో నర్సరీ కేంద్రాన్ని సోమవారం స్థానిక ఎంపిడివో విజయలక్ష్మి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో నర్సరీ క్షేత్రాల్లో చెట్ల పెంపకంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మొక్కలను అందుబాటులో ఉంచాలన్నారు. ఉపాధిహామి పథకంలో భాగంలో పనిచేస్తున్న కూలీలకు రోజువారిగా రిజిస్టర్‌లొ పొందుపరిచి వారికి వేతనం అందేలా చూడాలన్నారు. ఆమె వెంట మండలాధికారి అక్తర్‌పాషా తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న కంటివెలుగు

దంతాలపల్లి, మే 8, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గత మూడు నెలల నుండి కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతున్నట్లు జిల్లా ఉప వైద్యాధికారి మురళిధర్ తెలిపారు. సోమవారం మండలంలోని 12పిహెచ్‌సిల్లో 8600మందికి వైద్య పరిక్షలు నిర్వహించామన్నారు. రెండవ విడుతలో 4800మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు స్పందన, చైతన్య, వైద్య సిబ్బంది, సిహెచ్‌వో బాలాజి తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడిన పగటి దొంగ

## ఆభరణాలు, నగదు స్వాధీనం






గూడూరు, మే 8, ప్రభాతవార్త

గూడూరుతో పాటు మండలంలోని మరో రెండు గ్రామాల్లో పట్టపగలే ఇళ్లల్లోకి చొరబడి చోరీలకు పాల్పడ్డ పగటిదొంగ పోలీసుల చేతికి చిక్కాడు. గత కొన్ని మాసాలుగా వరస దొంగతనాలతో మండలవాసులను బెంబేలెత్తించిన ఈ దొంగకు పోలీసులు చెక్ పెట్టారు. చోరీ సంఘటనలను ఛేదించే విశయాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు చివరిసారిగా చోరీ జరిగిన నాలుగు రోజుల్లోనే దొంగను పట్టేసారు. అయితే చోరీలకు పాల్పడి పట్టుపడింది అంతర్‌జిల్లా దొంగగా గుర్తించారు. కాగా సదరు వివరాలను మహబూబాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య సోమవారం గూడూరు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మీడియాకు వెల్లడించారు. గూడూరుతో పాటు మండలంలోని అయోధ్యాపురం, బొల్లెపెల్లి గ్రామాల్లో పట్టపగలు తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసుకొని వరస దొంగతనాలకు పాల్పడిన దొంగను పట్టుకొని అతని వద్ద నుండి 5.6 తులాల బంగారు, వంద తులాల వెండి ఆభరణాలు, ఒక మొబైల్‌ఫోన్‌తో పాటు రూ.30వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎఎస్‌పి తెలిపారు. దొంగ ఉపయోగించిన పల్సర్ ద్విచక్రవాహనాన్ని కూడా సీజ్ చేసినట్లు తెలిపారు. ఇటీవల గూడూరులోని మూడు ఇళ్లల్లో, అయోధ్యాపురంలోని ఒక ఇంట్లో పట్టపగలు చోరీ జరగగా ఆ తర్వాత ఈనెల 3న బొల్లెపెల్లి గ్రామంలోని ఐదు ఇళ్లల్లో ఏకకాలంలో మళ్లీ పట్టపగలే చోరీ జరిగిన క్రమంలో కేసులు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్న గూడూరు పోలీసులు సోమవారం మహబూబాబాద్ ఎన్‌హెచ్‌పై మండలంలోని బ్రాహ్మణపల్లి వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనంపై వెళుతున్న వ్యక్తిని పట్టుకొని ప్రశ్నించగా చోరీలకు పాల్పడింది తానేనని అంగీకరించాడని, అతని వద్ద ఉన్న చోరీ వస్తువులు, నగదు స్వాధీనం చేసుకొని అరెస్టు చేయడం జరిగిందని ఎఎస్‌పి తెలిపారు. తొర్రూరు మండలం సోమారంతండా శివారు తుల్సియా తండాకు చెందిన బానోతు నవీన్ చిన్నతనంలోనే తన చదువును మధ్యలో ఆపేసి దొంగతనాలకు అలవాటు పడ్డాడని, గూడూరు, నెల్లికుదురు మండలాల్లో పలు దొంగతనాలకు పాల్పడ్డాడని ఎఎస్‌పి తెలిపారు. కాగా సిసి కెమెరాల ఆధారంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి త్వరితగతిన పగటి దొంగను పట్టుకున్న ఎస్ఐలు బి.రాణా ప్రతాప్, వి.దిలీప్, పిసిలు బి.ఐలయ్య, ఎం.రవి, డి.అనిల్, బి.మంగీలాల్, సుమన్, నాగ రాజులను ఎఎస్‌పి అభినందించి రివార్డులు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చోరీల పట్ల గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సిసి కెమెరాలు ఉండడం వల్ల పోలీసుల విచారణకు ఎంతో దోహదపడతాయని, కేసులను ఛేదించి నేరస్థులను త్వరితగతిన పట్టుకోవడా నికి అవకాశముంటుందని అన్నారు. ఈ సమావేశంలో డిఎస్‌పి రమణబాబు, సిఐ ఎస్‌కె యాసిన్, ఎస్ఐలు రాణాప్రతాప్, దిలీప్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలికి పూర్వ విద్యార్థుల నివాళి




కేసముద్రం, మే 8, ప్రభాతవార్త

మూడు దశాబ్దాల క్రితం తమకు విద్యాబోధన చేసి ఇటీవల అనారోగ్యానికి గురై ఆదివారం రాత్రి మృతి చెందిన ఉపాధ్యాయురాలు వసుంధరకు పూర్వ విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. ఈమేరకు స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వసుంధర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె ఆత్మశాంతి కొరకు మౌనం పాటించారు. ఉపాధ్యాయురాలిగా వేలాదిమంది విద్యార్థులకు ఆమె అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి కొత్త జగన్మోహన్‌రెడ్డి, సర్పంచ్ భట్టు శ్రీనివాస్, కొండబోయిన శ్రీనివాస్, చిట్యాల వీరన్న, బండారు మధు,సామల నగేష్, బి.బాలు, ఠాకూర్ నర్సింగ్, ప్రభురాణి, వీరునాయక్, మహేందర్, వెంకటొరెడ్డి, ప్రకాష్, శ్రీధర్, సోమేశ్వర్, భాస్కర్ పాల్గొన్నారు.

## జెపిఎస్‌లను బెదిరించడం సిగ్గుచేటు

కేసముద్రం, మే 8, ప్రభాతవార్త

తమ సర్వీసులను రెగ్యులర్ చేయాలన్న న్యాయమైన డిమాండ్‌తో సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతి కార్యదర్శులను ఉద్యోగాల నుండి తొలిగిస్తామని ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ అన్నారు. జెపిఎస్‌లు చేస్తున్న సమ్మెను విచ్ఛిన్నం చేయాలని ప్రభుత్వం చూస్తున్నదన్నారు. ఇది దుర్మార్గమైన చర్య అన్నారు. తాను అధికారంలోకి వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తానన్న కెసిర్ ఉన్న ఉద్యోగాలను పీకేసే చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఇలాంటి బెదిరింపులకు పాల్పడకుండా జెపిఎస్‌ల సర్వీసులు వెంటనే రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేసారు.

## జెపిఎస్‌లు విధుల్లో చేరాలి

గూడూరు, మే 8, ప్రభాతవార్త

మండలంలోని జూనియర్ పంచాయతి కార్యదర్శులు వెంటనే తమ విధుల్లో చేరాలని మండల పంచాయతి అధికారి చంద్రమోహన్ కోరారు. పంచాయత్‌రాజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి ఆదేశాల మేరకు ఈనెల 9వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు జెపిఎస్‌లు అందరు తమ విధులకు హాజరు కావాలని కోరారు. జెపిఎస్‌లు చేపట్టిన సమ్మెను సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం జెపిఎస్‌లకు నోటీసులు జారీ చేసిందని, ఇచ్చిన గడువులోగా విధుల్లో చేరని జెపిఎస్‌లపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎంపిఓ తెలిపారు.

## పోలీసుల వాహనాల తనిఖీ




గంగారం, మే 8, ప్రభాతవార్త

గంగారం-కొత్తగూడ ప్రధాన రహదారిపై తిరుమలగండి సమీపంలో గంగారం ఎస్ఐ ఉపేందర్ ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఈ మార్గంలో వెళ్లే ప్రతి వాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేసారు. సరైన పత్రాలను చూపని వాహనాలను స్టేషన్‌కు తరలించారు. హెల్మెట్, లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి జరిమానాలు విధించారు.

## విఓఎల సమ్మెకు ఎన్డీ నాయకుడి సంఘీభావం



గంగారం, మే 8, ప్రభాతవార్త

తమ డిమాండ్ల పరిష్కారం కొరకు గంగారం మండల కేంద్రంలో నిరవధిక సమ్మె చేపట్టిన ఐకెపి విఓఎలకు సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ నార్త్‌ఈస్ట్ జోన్ నాయకుడు పుల్లన్న తన సంఘీభావం ప్రకటించారు. ఈమేరకు సోమవారం విఓఎల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి వారికి మద్దతు తెలిపారు. విఓఎలు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి 22వ రోజుకు చేరుకున్నప్పటికీ ప్రభుత్వం వారి డిమాండ్ల పట్ల స్పందించకపోవడం పాలకుల మొండి వైఖరికి నిదర్శనమన్నారు. విఓఎలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి వారికి కనీస వేతనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ శిబిరంలో విఓఎల సంఘం ప్రతినిధులు సిహెచ్ మౌనిక, ఎన్.కృష్ణవేణి, ఎన్.పురుషోత్తం పాల్గొన్నారు.

## గొర్రెల మృతికి కారణాలు తేల్చాలి

గూడూరు, మే 8, ప్రభాతవార్త

మండలంలోని గాజులగట్టు గ్రామంలో ఇటీవల గొర్రెలు, మేకలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటనపై అధికారులు స్పందించి ల్యాబ్ టెస్టుల ద్వారా మృతికి కారణాలను నిర్ధారణ చేయాలని జిఎంపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్ డిమాండ్ చేసారు. గాజులగట్టు గ్రామాన్ని సోమవారం ఆయన స్థానిక ఆ సంఘ నాయకులతో కలిసి సందర్శించి గొర్రెలను కోల్పోయిన గొల్లకురుమ కుటుంబాలను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చనిపోయిన గొర్రెలు, మేకలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలన్నారు. మేతకై అడవికి వెళ్లిన సందర్భంలోనే గొర్రెలు మృతి చెందడం అనుమానాలకు తావిస్తున్నదన్నారు. మేత మేస్తూనే 12 గొర్రెలు, 3 మేకలు అక్కడికక్కడే మృతి చెందడం వల్ల గొర్రెల కాపరులకు రూ.2లక్షల నష్టం వాటిల్లిందన్నారు. ఇప్పుడే కాకుండా గతంలో కూడా అదే స్థలంలో కొన్ని నెమళ్లతో పాటు గొర్రెలు కూడా మృతి చెందిన సంఘటనలు ఉన్నాయని, వీటిపై పోలీసులు కూడా దృష్టి సారించి విచారణ చేపట్టాలని, వెటర్నరీ అధికారులు మృతి చెందిన గొర్రెల అవయవాలను ల్యాబ్‌కు పంపించి మృతి కారణాలను నిర్ధారణ చేసుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. వీరి వెంట వైస్‌ఎంపిపి ఆరె వీరన్న, యాదవ సంఘం మండల అధ్యక్షుడు నూకల సురేందర్, గంటె శ్రీనివాస్, గుండెబోయిన మల్లేష్, కంచ అనిల్, చిర్ర శ్రీను, మల్లయ్య పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ఠలో పాల్గొన్న మంత్రి

**కొడకండ్ల, మే8 ప్రభాతవార్త :**

ప్రజలందరు సంతోషంగా ఉండాలని పంచాయితీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు.సోమవారం కొడకండ్ల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన ఎల్లమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ఠలో మంత్రి దయాకర్‌రావు పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమ్మవారి అశిర్వదాలతో ప్రజలు సఖ సంతోషాలతో ఉండాలని కొరారు.కార్యక్రమంలో డీసీసీబి చైర్మన్ కె వెంకటేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర ఈజీఎస్ డైరెక్టర్ అందె వెంకన్న, స్థానిక సర్పంచ్ పసునూరి మధుసుధన్, ప్రజలు పాల్గొన్నారు.



## రైతులు భయాందోళన చెందొద్దు

### ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీలో కలెక్టర్ శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, మే8, జనగామ :**

రైతులు ఎవరు భయాందోళనకు గురికావోద్దని కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య తెలిపారు. సోమవారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలం నమిలిగోండ గ్రామంలో ఎర్పాటు చేసిన ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని సోమవారం కలేక్టర్ అకస్మీకంగా తనిఖీలు చేపట్టారు.ఈమేరకు కోనుగోలు కేంద్రాల్లో రైతులకు తీసుకొవాల్సిన జాగ్రత్తలతో పాటు ధాన్యం సేకరణ వివరాలను పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న ధాన్యం మొత్తం ప్రభుత్వం కోనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు ఆందోళన చెందోద్దని సూచించారు.కోనుగోలు కేంద్రాల్లో ఎక్కడైన రైతులకు ఇబ్బందులు ఉంటే వెంటనే కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలన్నారు. అనంతరం ఆర్డీవో కార్యలయంలో సమావేశం నిర్వహించి కోనుగోలు ప్రాంతాల్లో అధికంగా ధాన్యం నిలువలు లేకుండా చూడాల్సిన భాధ్యత అధికారులపై ఉందని అధికారులు అప్రమత్తంగా ఉంటూ రైతులకు సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. అలాగే రివ్యు మిటింగ్‌లో కార్యక్రమం మండలంలోని డబూల్ బెడ్ రూమ్‌ల నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణీ, డీఆర్‌డీవో రామ్‌రెడ్డి, డీసీవో కిరణ్‌కుమార్, డీసీఎస్‌వో రోజారాణీ,సీవీల్‌సప్లై డీఎం సంధ్యారాణీ, తదితరులు ఉన్నారు.

## ప్రజావాణిలో ప్రజల నుండి ఫిర్యాదులు అందుకున్న అధికారులు

### నెలలు గడిచిన పరిష్కారాలు శూన్యం

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

గ్రేటర్ వరంగల్ బల్లియా ప్రధాన కార్యాలయంలోని కౌనిల్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బల్దియాలో వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం వివిధ విభాగాలకు సంబంధించిన ఫిర్యాదులు 55 అండగా విభాగాల వారిగా టౌన్ ప్లానింగ్ 28, పన్నులు 10, ఇంజనీరింగ్ 10, పబ్లిక్ హెల్త్, శానిటేషన్ 2, వాటర్ సప్లయ్ 5గా వివరాలను అధికారులు వెల్లడించారు. సోమవారం నిర్వహించే ప్రజావాణిలో బాధితులు ఉన్నతాధికారులకు అందించిన ఫిర్యాదులు నెలలు గడిచినిప్పటికి వాటిని పరిష్కరించడంలో క్రింది స్థాయి అధికారులు సిబ్బంది నిర్లక్ష్యం వహించడంతో బాధితులు చెప్పులు అరిగేలా బల్దియా చుట్లూ తిరగడం పరిపాటిగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలం గడిచిన అధికారుల నుండి ఎటువంటి స్పందన లేకపోవడం వల్ల బాధితుల సమస్యలు సమస్యలుగానే ప్రజావాణిలో మిగిలిపోతున్నాయి. ఇందుకు కారణం బల్దియాలో తగినంతగా సిబ్బంది లేకపోవడం వల్ల ఉన్నవారితో



నెట్టుకొస్తామని ఉన్నతాధికారుల వాదన. ఏది ఏమైనప్పటికి ఉన్నతాధికారులు స్పంచి ప్రజావాణిలో స్వీకరించిన వినతులు త్వరగా పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలని బాధితులు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్‌యాదవ్, ఇంచార్జి అదనపు కమీషనర్ అనిసుర్, రషీద్, ఎస్ఇ ప్రవీణ్‌చంద్ర, సిఎంహెచ్‌వో.డా.రాజేష్, సిహెచ్‌వో శ్రీనివాసరావు, బయలజీస్ట్ మాధవరెడ్డి, డిఎఫ్‌వో శంకర్‌లింగం, డిప్యూటి కమీషనర్లు జోనా శ్రీనివాస్‌రెడ్డి, డిసిపి ప్రకాష్‌రెడ్డి, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓసి-3 నూతన చెక్ పోస్టును ప్రారంభించిన సింగరేణీ జిఎం శ్రీనివాస్

**గణపురం, మే 8, ప్రభాతవార్త**



గణపురం మండలంలోని కేటీకే ఓసీ-3 ప్రాజెక్టు నందు నూతనంగా నిర్మించిన చెక్ పోస్ట్‌ను భూపాలపల్లి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసన సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..చెక్‌పోస్ట్ దగ్గర సెక్యూరిటీ గార్డ్స్ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ప్రతి వెహికల్ ఇన్, ఔట్ విధిగా రిజిష్టర్‌లో నమోదు చేయాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్, డిజిఎం సివిల్ సత్యనారాయణ, ఇంజీనర్ విశ్వనాథ్, ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ కుమారస్వామి, సర్వేయర్ జనార్ధన్, కుమార స్వామి, ఇంజనీరు మోహన్ రెడ్డి, వేల్ఫేర్ ఆఫీసర్ సాయి కృష్ణ, వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్ సుదర్శన్ పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సంక్షేమంపై అవగాహన

**రేగొండ, మే 8, ప్రభాతవార్త**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పున్నం లక్ష్మీ అధ్యక్షతన వయో వృద్ధుల సంక్షేమం, చట్టాల అమలుపై అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కో-ఆర్డినేటర్ కళ్యాణి మాట్లాడారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, క్షేత్ర స్థాయి అధికారులు వృద్ధులతో మమేకమై వారి పోషణకై ఏమైనా ఇబ్బందులు ఉంటే దృష్టి సారించాలని, వారికి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, చట్టం గురించి వివరించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో వృద్ధులు ఎవరూ కూడా నిరాధరణకు గురి కాకుండా ప్రతి ఒక్కరూ చూడాలన్నారు. ఎంపిడిఓ సురేందర్ మాట్లాడుతూ..గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు ప్రధాన భూమిక పోషించి, చట్టాలపై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ వృద్ధుల సంక్షేమం పట్ల కృషి చేయాలన్నారు. సమావేశంలో హజరైన వారికి చట్టాల కరదీపికలు అందించి వయోవృద్ధులకు ఏదైనా సమస్య వస్తే టోల్ ఫ్రీ నంబర్ 14567కు సమాచారం అందించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్యామల్, ఎంపిఓ రాంప్రసాద్, తాసీల్దారన షర్ఫోద్దీన్, ఏపిఓ జకీర్ హూస్సేన్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ సంధ్యారాణి, అంగన్‌వాడీ టీచర్లు, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల విజ్ఞప్తులకు సత్వరమే పరిష్కారం

### జిల్లా కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, మే8, ప్రభాతవార్త**

ప్రజల నుండి వచ్చే విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు. సోమవారం ఐడిఓసిలోని సమావేశమందిరంలో అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలసి వినతులను స్వీకరించారు. మహబూబాబాద్ జిల్లాకేంద్రం సాలార్‌తండాకు చెందిన గుగులోతు లలిత బిఎస్సి నర్సింగ్ పూర్తిచేశానని తన భర్త యాక్సిడెంట్‌లో చనిపోయినందున కూతురు, తల్లిని పోషించుకునేందుకు ఉద్యోగం ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. 1960-74 సంవత్సర కాలంలో నూకల రాంచంద్రారెడ్డి ఇనాము భూములను ఇళ్ల స్థలాలకు ఇచ్చి ఉన్నారని కూలీ పనులకు వలస వేళ్లడంతో అదే అదునుగా బావించి షెడ్యుల్ కులాల వారు కబ్జాచేసి విక్రయించుకుంటున్నారని గుమ్మడూరుకు చెందిన ఎం.బిక్షం, వెంకన్న, గోపి లు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క ధరఖాస్తును సమగ్రంగా పరిశీలించి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈవో రమాదేవి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో దరఖాస్తులు ఆలస్యం చేయకుండా పరిష్కరించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్



**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో స్వీకస్తున్న దరఖాస్తులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సంభంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్, అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌డీవో పీడీ శ్రీనివాస్‌లు, ఇట్టి దరఖాస్తులను స్వీకరించి, వివిధ శాఖల జిల్లా అధికారులను వీటిపై వెంటనే స్పందించి తగుచర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. ఈ ప్రజావాణిలో మొత్తంలో 97 దరకాస్తులు వచ్చాయని తెలియజేశారు.

## 12న హనుమకొండకు సీఎం కేసిఆర్..?

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**



ఈ నెల 12న సీఎం కేసిఆర్ హనుమకొండకు రానున్నట్లు తెలిసింది. మడికొండలోని సత్యసాయి కన్వేన్షన్‌లో రాష్ట్ర రైతు విమోచన కార్పొరేషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్‌రావు కుమారుని వివాహానికి బిఆర్ఎస్ చీఫ్, సీఎం కేసిఆర్ హాజరుకానున్నారని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ ఇల్లాకు చెందిన కలెక్టర్‌లు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో ఉమ్మడి జిల్లాఅ భివృద్ధి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసినట్లు చెబుతున్నారు.